# " ధర్మరాజు "

కృతి

(సంకలనం )

స్పార్క్   (SpARC)

ప్రజాపిత  బ్రహ్మాకుమారీస్ ఈశ్వరీయ
విశ్వ  విద్యాలయము

మరియు

రాజయోగ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ ఫౌండేషన్

పాండవ భవనము, ఆబూ పర్వతము, రాజస్థాన్

తెలుగు  అనువాదము, బెంగళూరు సిటీ సబ్ జోన్

# " అడ్వాన్స్ పార్టీ, అడ్వాన్స్ స్టేజ్, అడ్వాన్స్ జన్మ "

భారతదేశము యొక్క మహిమ
మహోన్నతమైనది

ఇక్కడే శివ పరమాత్ముడు వచ్చారు

కృతి

(సంకలనం )

స్పార్క్   (SpARC)

# " ధర్మరాజు "

బ్రాహ్మణులందరూ పరమపిత పరమాత్మ అయిన పరమ శివుడిని తల్లి, తండ్రి, టీచరు, సద్గురువు, స్నేహితుడు, పతి మొదలైన సర్వ సంబంధాలతో అనుభవము చేసి సంతోషిస్తారు. కానీ చాలా ముఖ్యమైన ధర్మరాజు సంబంధాన్ని మర్చిపోతారు. ప్రతి రోజూ రాత్రి నిదురించే సమయములో ఆ రోజు లెక్కా-చారాన్నంతా బాబాకు వినిపించి నిదురిస్తే చివరి సమయములో ధర్మరాజు పురికి వెళ్లే అవసరముండదని బాబా మురళీలలో చెప్తున్నారు. ఈ చిన్న పుస్తకములో బాబా సాకార మురళీలలో, అవ్యక్త మురళీలలో ధర్మరాజు గురించి, ధర్మరాజు ఆత్మలకు విధించే శిక్షల గురించి తెలిపిన విషయాలు పొందుపర్చబడినవి. తీవ్ర పురుషార్థము చేసే తప్పులు చేయకుండా త్వరగా సంపన్నమయ్యేందుకు ఈ విషయాలు మనకు సహాయపడతాయి. కనుక సూక్ష్మ శిక్షల నుండి రక్షింపబడేందుకు బాబా చెప్పిన విషయాలను బాగా చదివి, అర్థము చేసుకొని శిక్షింపబడకుండా ధర్మరాజు ఎదుట తల ఎత్తుకొని పరంధామానికి వెళ్లండి. మధువనములో స్వార్కు వారు హిందీలో అందించిన ధర్మరాజు పుస్తకాన్ని ఇక్కడ మీకు తెలుగులో అందిస్తున్నాము.



**21-01-1971**

మొత్తం రోజంతటి లెక్కా-చారాన్ని సరియైన రీతిలో చూసుకోగలరా? మెయిల్ (రైలు)బండి వేగమెంతో తెలుసుకోగలరు. బాప్‌దాదా సంస్కారాలతో మేల్ చేసి(పోల్చి) చూసుకోవాలి. మీలో ఎవరైతే సాకారములో తోడుగా ఉండి, ఒక్క సెకండు సంకల్పాలను, సంస్కారాలను అనుభవము చేశారో వాటితో పోల్చుకోవాలి. ఇతరులనైతే బుద్ధియోగము ద్వారా ఆకర్షించవలసి(లాగవలసి) ఉంటుంది. మీకైతే కేవలము మీ బుద్ధి నేత్రము ఎదురుగా తీసుకురావలసి ఉంటుంది. అందుకు సంకల్పాలను, సంస్కారాలను కలుపుకుంటూ ఉండాలి. సమయాన్ని నష్టం చేసుకోరాదు. ఏమి చేయాలో, ఏమి చేయరాదో వెంటనే నిర్ణయించాలి. అలా చేస్తూ ఉంటే సమయమూ పొదుపు అవుతుంది, బుద్ధి శక్తి ఏదైతే నష్టమవుతుందో అది కూడా పొదుపు అవుతుంది. మీ పురుషార్థంతో సంతుష్టంగా(తృప్తిగా) ఉన్నారా? సంపూర్ణంగా చేస్తారా? ఒక సర్టిఫికెట్ ఏమో ఎవరైతే రెస్పాన్సిబుల్ (బాధ్యులు)గా ఉన్నారో, వారు ఇచ్చారు. అయితే అంత వేగముందా? కనుక లోక్‌పసంద్ అయ్యారు. మీ రచనను కూడా సంతుష్టంగా ఉంచాలి. సంతుష్టంగా ఉన్నారా లేదా అన్న విషయాన్ని వారి నడవడిక నుండే గ్రహించాలి. ఎవరైనా మధువనానికి వచ్చినప్పుడు నిమిత్త అక్కయ్యల ద్వారా మీ సర్టిఫికెట్ తీసుకోండి. ఈ సర్టిఫికెట్లన్నీ ధర్మరాజపురిలో పనికి వస్తాయి. దారిలో కారు నడిపేవారికి సర్టిఫికెట్ ఉన్నట్లయితే దానిని చూపించడం ద్వారా మార్గమును ఎలా దాటుకుంటారో, అలా ధర్మరాజపురిలో కూడా ఈ సర్టిఫికెట్లు పనికి వస్తాయి. కావున ఎన్ని వీలైతే అన్ని సర్టిఫికెట్లు తీసుకుంటూ ఉండండి. ఎందుకంటే ట్రిబ్యునల్‌లో(ధర్మపీఠములో) కూడా ఈ మహారథులే కూర్చుంటారు. అప్పుడు ఈ సర్టిఫికెట్లు పనికి వస్తాయి. ఇక్కడి నుండి సర్టిఫికెట్లు తీసుకెళ్లడం ద్వారా ఇతర ఆత్మలను సంతోషపరచే(తృప్తి

పరచే) విశేషత వస్తుంది. అనుభవీ సోదరీలు అనేకమందిని సంతృప్తి పరచే శిక్షణనిస్తారు. అనేకమందిని తృప్తి పరచేందుకు యుక్తి సర్టిఫికెట్.

## 28-07-1971

ఎలాగైతే తండ్రి వచ్చి నిరాకార ఆత్మలనే చూస్తారో, అలా తండ్రి సమానంగా అయ్యారా? సదా ఏదైతే శ్రేష్ఠమైన వస్తువుగా ఉంటుందో దాని వైపే అందరి దృష్టి, వృత్తి వెళ్తుంది. కావున ఈ ఆకారం మధ్యలో శ్రేష్ఠమైన వస్తువేది? నిరాకార ఆత్మ. కనుక రూపమును చూస్తారా? లేక ఆత్మను చూస్తారా? ఎందుకంటే ఇప్పుడు అంతరాన్నీ(తేడాను) తెలుసుకున్నారు, మహామంత్రాన్ని కూడా తెలుసుకున్నారు. తెలుసుకున్నారు, చూశారు కూడా. ఇక ఏమి మిగిలింది? ఆ స్థితిలో స్థితమయ్యే విషయంలో అభ్యాసీగా ఉన్నారా?(ప్రతి ఒక్కరు తమ తమ అనుభవాన్ని వినిపించారు). అంతిమ సమయం వరకు మొదటి పాఠాన్నే అభ్యసిస్తూ ఉంటారని భావించాలా? చివరివరకు అభ్యాసిగానే ఉంటారా? లేక స్వరూపముగా కూడా అవుతారా? అంతిమములో ఎంత సమయానికి ముందు ఈ అభ్యాసము సమాప్తమవుతుంది? స్వరూపులుగా ఎప్పుడవుతారు? శరీరము వదిలేవరకు అభ్యాసులుగానే ఉంటారా? మొదటి పాఠము ఎప్పుడు సమాప్తమవుతుంది? చివరి వరకు అభ్యాసులుగానే ఉంటామని ఎవరైతే భావిస్తున్నారో వారు చేతులెత్తండి. ఆకారములో నిరాకారాన్ని చూసే విషయాన్ని అనగా మొదటి పాఠము గురించి అడుగుతున్నారు. ఇప్పుడు ఆకారాన్ని చూస్తూ, నిరాకారాన్ని చూస్తారా? ఎవరితో సంభాషిస్తున్నారు?(నిరాకారునితో). ఆకారములో నిరాకారము కనిపించాలి. ఇందులో చివరివరకు అభ్యాసిగానే ఉంటే దేహీ-అభిమానము లేక తమ వాస్తవిక స్వరూపములోని ఆనందాన్ని, సుఖాన్ని సంగమ యుగములో అనుభవం చెయ్యలేరు. సంగమ యుగములోని వారసత్వాన్ని ఎప్పుడు ప్రాప్తి చేసుకుంటారు? సంగమయుగ వారసత్వము ఏది? (అతీంద్రియ



సుఖము). ఇది చివరి సమయంలో ఇక వెళ్ళేవారిగా ఉన్నప్పుడు లభిస్తుందా? ఆత్మిక స్వరూపులై నడవడం లేక దేహీలుగా అయ్యి నడవడం - ఈ అభ్యాసము లేదా? ఇప్పుడు సాకారుని లేక ఆకారుని చూస్తూ ఆకర్షణ దేహము వైపుకు వెళ్తూ ఉందా? లేక ఆత్మ వైపుకు వెళ్తున్నదా? ఆత్మను చూస్తారు కదా! ఆకారునిలో నిరాకారుని చూడటం ఇది ప్రాక్టికల్ మరియు నేచురల్ స్వరూపంగా అయ్యే తీరాలి. అంతవరకు శరీరాన్నే చూస్తారా ఏమిటి? సేవనైతే ఆత్మకే చేస్తారు కదా! భోజనము స్వీకరించే సమయంలో ఆత్మకు తినిపిస్తారా? దేహ భానములో తింటారా? మెట్లను ఎక్కుతూ దిగుతూ ఉంటారా? మెట్ల ఆట బాగుందనిపిస్తుందా? ఎక్కడం, దిగడం ఎవరికి మంచిగా అనిపిస్తుంది ? చిన్న చిన్న పిల్లలు ఎక్కడైనా మెట్లను చూశారంటే తప్పకుండా ఎక్కుతూ దిగుతూ ఉంటారు. చివరి వరకూ బాల్యమే ఉంటుందా ఏమిటి? వానప్రస్థులుగా అవ్వరా? శరీరానికి వానప్రస్థ అవస్థ వచ్చినప్పుడు, నెమ్మది నెమ్మదిగా బాల్య సంస్కారాలు తొలగిపోతూ ఉంటాయి కదా! కావున ఈ ఎక్కి-దిగే బాల్యములోని ఆట ఎప్పటివరకు ఉంటుంది? మీరు ఆకారములో ఉంటూ నిరాకార అవస్థలో ఉన్నప్పుడు మాత్రమే సాక్షాత్కారమూర్తిగా కాగలుగుతారు. చివరి వరకు అభ్యాసిగా ఉండాలి అని భావించినట్లైతే, ఈ మొదటి పాఠాన్ని పక్కా చేసుకోవడంలో ఢీలాతనము వచ్చేస్తుంది. అప్పుడు నిరంతర సహజ స్మృతి లేక స్వరూప స్థితి యొక్క సఫలతను చూడలేరు. శరీరాన్ని వదిలినప్పుడు సఫలురుగా అవుతారా? కానీ అలా కాదు, ఈ ఆత్మిక స్వరూప అనుభవాన్ని ముందే చెయ్యాలి. ఏ విధంగా అనేక జన్మలు మీ దేహ స్వరూప స్మృతి సహజంగా ఉందో, అలా మీ వాస్తవిక స్వరూప స్థితిని కొద్ది సమయమైనా అనుభవం చేయరా ఏమిటి, ఇది జరగాలా? ఈ మొదటి పాఠము తప్పక పూర్తవుతుంది. ఈ ఆత్మాభిమానీ స్థితిలో ఉన్నప్పుడే సర్వ ఆత్మలకు సాక్షాత్కారాలు చేయించేందుకు నిమిత్తులుగా

అవుతారు. కావున దీని పై అటెన్షన్ ఉంచుకోవలసి ఉంటుంది. ఆత్మగా భావించడం - ఇది మీ స్వరూప స్థితిలో ఉండటం కదా! బ్రహ్మాకుమారులు లేక బ్రహ్మాకుమారీలు అని ఉన్నప్పుడు బ్రహ్మాబాబాను, బ్రహ్మాకుమారీ స్వరూపాన్ని మరచిపోతారా? మరి దీనిని మరిచిపోనప్పుడు, శివ వంశీయులుగా మీ ఆత్మిక స్వరూపాన్ని ఎందుకు మర్చిపోతారు? శివబాబా అన్నప్పుడు నిరాకార స్వరూపము మీ ముందుకు వస్తుంది కదా! కావున ఎలాగైతే బ్రహ్మాకుమారుల స్వరూపము నడుస్తూ, తిరుగుతూ పక్కాగా అయిపోయిందో, అలా మీ శివవంశీ స్వరూపాన్ని ఎందుకు మరచిపోతారు. బ్రహ్మాకుమారులుగా అయిపోయారు. కాని శివవంశీ స్వరూపముగా అంతిమములో అవుతారా? బాప్‌దాదా అని కలిపి అంటారా? లేక విడి విడిగా అంటారా? మరి బాప్‌దాదా అని కలిపి అంటున్నప్పుడు మీ రెండు స్వరూపాలు - ఆత్మిక స్వరూపము మరియు బ్రహ్మాకుమార స్వరూపము రెండూ స్మృతిలో ఉండవా? ఈ అభ్యాసము మొదటి నుండే పూర్తి ఉంటుంది. చివరివరకు చెయ్యాల్సినవి చాలా విషయాలు ఉండిపోతాయి.

వినిపించాము కదా! అంతిమ సమయంలో క్రొత్త-క్రొత్త పరీక్షలు వస్తాయి. ఆ పరీక్షలలో పాసై సంపూర్ణత అనే డిగ్రీని తీసుకోవాలి. ఒకవేళ ఈ మొదటి పాఠమే స్మృతిలో లేనట్లయితే, సంపూర్ణతా డిగ్రీని కూడా తీసుకోలేరు. డిగ్రీ లభించకుంటే ఏమవుతుంది? ధర్మరాజు డిక్రీ(కోర్టులో డిక్రీ/ అఫిషియల్ ఆర్డర్) వెలువడుతుంది. కావున అభ్యాసాన్ని దృఢం చేయండి. ఉదాహరణానికి మొదటి వికారాన్ని పూర్తిగా సంకల్పములో కూడా తొలగించేందుకు నిశ్చయించుకున్నందున అందులో చాలా మంది విజయులుగా అయ్యారు కదా! మీ ప్రతిజ్ఞ పైనే పూర్తి ఆధారముంది. ఏ విషయంలోనైనా ఫోర్సుగా (దృఢంగా) ప్రతిజ్ఞ చేస్తే ఆ ప్రతిజ్ఞ పాక్టికల్



స్వరూపము తీసుకుంటుంది. ఇది అంతిమ కోర్స్ అని ఒకవేళ భావించినట్లయితే రిజల్టు ఏమవుతుంది? ప్రాక్టికల్ (ఆచరణ) ఉండదు. ప్రాక్టీసు (అభ్యాసము) ఉండిపోతుంది. ఈ విషయాలను ముందే దాటాలి. ఒకవేళ చివరి వరకూ క్రాస్ చేస్తూనే ఉంటే పూర్తి అతీంద్రియ సుఖ వారసత్వాన్ని ఎప్పుడు ప్రాప్తి చేసుకుంటారు?

**02-02-1972**

ఇది రెగ్యులర్ కోర్సు(చదువు) సమాప్తమై రివైజ్ కోర్సు నడుస్తున్న సమయం. అందులోనూ ఇది పరీక్షా సమయం. ఈ పరీక్షా సమయం ఎంత సమీపంగా ఉందో అర్థము చేసుకోవాలి. ఎలాగైతే ఈ రోజుల్లో ఆ ప్రభుత్వము కూడా మధ్య మధ్యలో పరీక్షలు పెడ్తూ అందులో వచ్చిన మార్కులను ఫైనల్ పరీక్షలో వచ్చిన మార్కులకు కలుపుతారో అలా వర్తమాన సమయంలో మీరు ఏ కర్మలనైతే చేస్తారో అవన్నీ ప్రాక్టికల్ పరీక్షలని అర్థము చేసుకోండి. ఈ పరీక్షల రిజల్టు ఫైనల్ పరీక్షలో జమ అవుతుంది. ఇప్పుడిక కొద్ది సమయంలో ఏ వికర్మలు చేసినా వారికి సూక్ష్మ రూపంలో శిక్షలు అనుభవమవుతాయి. ఇది వారు బాగా అనుభవం చేస్తారు. ఎలాగైతే ప్రీతి బుద్ధి గలవారు నడుస్తూ-తిరుగుతూ ఉన్నా, వారికి బాబా, బాబా చరిత్ర, బాబా కర్తవ్యాలు స్మృతిలో ఉన్నందున బాబా మిలనాన్ని ప్రాక్టికల్‌గా అనుభవం చేస్తూ ఉంటారో, అలా విపరీత బుద్ధి గలవారు విముఖంగా ఉన్నందున సూక్ష్మ శిక్షలను అనుభవం చేస్తారు. కనుక బాప్‌దాదా ముందే వినిపిస్తున్నారు. ఆ శిక్షల అనుభవము చాలా కఠినంగా ఉంటుంది. ఈ సమయంలో ఈ శిక్షలను అనుభవిస్తున్నారని వారి ముఖము ద్వారా అందరికీ అర్థమవుతుంది. వారు దాచేందుకు ఎంతగా ప్రయత్నించినా దాచలేరు. ఒక్క క్షణ కాలపు శిక్ష అనేక జన్మల నుండి దుఃఖము అనుభవిస్తున్నట్లు ఉంటుంది. ఎలాగైతే బాబాకు సన్ముఖంగా వచ్చుట వలన ఒక్క క్షణ కాలపు మిలనము ఆత్మల అనేక జన్మల దాహమును తీర్చి వేస్తుందో

అలా బాబా నుండి విముఖులుగా అయ్యేవారికి దు:ఖము, శిక్షలు అనుభవమవుతాయి. ఆ శిక్షల నుండి విముక్తులై మళ్ళీ తమ స్థితిలోకి వచ్చుటకు చాలా కష్టపడవలసి వస్తుంది. అందుకే ఇది పరీక్షా సమయమని ముందే వార్నింగ్ ఇస్తున్నాము. తర్వాత ఈ కర్మకు ఇంత గుహ్య గతి ఉందని మీకేమి తెలుసు! అని ఫిర్యాదు చేయకండి. కనుక సూక్ష్మ శిక్షల నుండి స్వయాన్ని రక్షించుకునేందుకు మీకు మీరే అప్రమత్తంగా ఉండండి. ఇప్పుడిక అజాగ్రత్తగా ఉండకండి. ఒకటికి వంద రెట్లు లాభమూ, అదే విధంగా తప్పులు చేస్తే ఒకటికి వంద రెట్లు దండన కూడా లభిస్తుందని అంటారు కదా. ఇప్పుడిక ఈ వాక్యాలు ప్రాక్టికల్‌గా అనుభవమవుతాయి. కావున సదా బాబా సన్ముఖంగా, సదా ప్రీతిబుద్ధి గలవారిగా ఉండండి.

**03-05-1972**

ప్రతీ సంకల్పములో శ్రేష్ఠతను నింపుకుంటూ వెళ్లండి. ప్రతీ సంకల్పాన్ని తండ్రికి, తండ్రి కార్యానికి కానుకగా ఇస్తూ వెళ్లండి. అప్పుడిక ఎప్పుడూ ఓటమి పొందరు. ఇంతవరకు ఏదైనా వ్యర్థ సంకల్పము లేక అశుద్ధ సంకల్పము నడిచినా అందుకు ప్రత్యక్ష రూపములో ఎటువంటి శిక్షలూ లభించలేదు. కానీ కొద్దిగా ముందుకు వెళ్తే కర్మలు, మాటలు వదిలేయండి, అశుద్ధ లేక వ్యర్థ సంకల్పాలు చేసినా వాటికి కూడా ప్రత్యక్ష శిక్షలను అనుభవం చేస్తారు. ఎందుకనగా సంకల్పాలు కూడా ఖజానాయే. వ్యర్థ సంకల్పాలు చేస్తే ఈ ఖజానాను వ్యర్థంగా పోగొట్టుకుంటారు. మరి వారి పరిస్థితి ఎలా ఉంటుంది ? ధనాన్ని వ్యర్థంగా పోగొట్టేవారి రిజల్టు ఏమవుతుంది? దివాలా తీస్తారు. శ్రేష్ఠ సంకల్పాలనే ఖజానాను వ్యర్థంగా పోగొడ్తూ ఉన్నందున తండ్రి ద్వారా ఏ వారసత్వమును పొందాలో ఆ ప్రాప్తి అనుభవం కాదు. దివాలా తీసినవారి గతి ఎలా ఉంటుందో అటువంటి స్థితిని అనుభవం చేస్తారు. కావున ఇప్పుడు ఏ సమయమైతే నడుస్తున్నదో అది చాలా అప్రమత్తతతో



నడవవలసిన సమయం. ఎందుకనగా యాత్రికులైన మీరిప్పుడు గమ్యానికి చేరుకుంటున్నారు. కనుక ఉన్నతమైన గమ్యానికి చేరుతున్నపుడు అడుగడుగులో చాలా అటెన్షన్ ఉంచే అవశ్యకత ఎంతైనా ఉంటుంది. ప్రతీ అడుగులో చెక్ చేసుకునే అవశ్యకత చాలా ఉంది. ఒక్క అడుగులో అటెన్షన్ తక్కువైనా రిజల్టు ఏమవుతుంది? పైకి చేరేందుకు బదులు కాలు జారుతూ జారుతూ క్రిందికి వచ్చేస్తారు. కనుక వర్తమాన సమయంలో ఇంత అటెన్షన్ ఉందా? లేక సోమరిగా ఉన్నారా? ఇంతకు ముందు సమయం వేరుగా ఉండేది. ఆ సమయం గడిచిపోయింది. ఇప్పుడు దయా హృదయులు కాదు. ఒకవేళ ఇప్పుడు కూడా దయా హృదయులుగా ఉంటే ఆత్మలు తమ పై తాము దయా హృదయులుగా అవ్వజాలరు. తండ్రి ఇంత ఉన్నతమైన స్థితిని గురించి అప్రమత్తము చేసినప్పుడే పిల్లలు కూడా స్వయం పై దయ చూపుకోగలరు. మా తండ్రి దయా హృదయులు కనుక మా ద్వారా ఏమి జరిగినా, దయ చూపుతారని ఇప్పుడు భావించకండి. ఇప్పుడు ఒక్క తప్పుకు వెయ్యి రెట్ల దండన అనుభవించి లెక్కాచారాన్ని తీర్చుకోవలసి వస్తుంది. కనుక ఇది ఒక్క చిన్న పొరపాటు కూడా చేసే సమయం కాదు. ఇప్పుడు ప్రతి అడుగులో అప్రమత్తంగా ఉంటూ ప్రతి అడుగులో పదమాల సంపాదన చేసుకుంటూ పదమాపతులుగా కండి. మీకు పదమాపదమ్ భాగ్యశాలీ అని మహిమ ఉంది కదా! కనుక పేరుకు తగిన కర్మలు కూడా ఉండాలి. ప్రతీ అడుగులో పదమాల సంపాదన చేస్తూ పదమాపతిగా అయ్యానా? అని చూసుకోండి. ఒకవేళ పదమాపతిగా అవ్వకుంటే పదమాపదమ్ భాగ్యశాలి అని ఎలా పిలువబడ్తారు? ఒక్క అడుగు కూడా పదమాల సంపాదన లేకుండా వెయ్యరాదు. ఇలా చెక్ చేసుకుంటున్నారా? లేక చాలా అడుగులు వ్యర్థంగా పోయిన తర్వాత తెలివి వస్తున్నదా? అలా వ్యర్థమవ్వకుండా మొదటి నుండే అప్రమత్తం చేస్తున్నారు. అంతిమ స్వరూపము శక్తి

స్వరూపంగా ఉంటుంది. శక్తి స్వరూపము దయా స్వరూపంగా ఉండదు. శక్తులను సదా సంహార రూపములో చూపుతారు. ఆ సంహార సమయము సమీపంగా వస్తోంది. అందువలన సంహారము చేసే సమయంలో దయా హృదయులుగా కారాదు. సంహారము చేసే సమయంలో సంహార రూపాన్ని ధారణ చేస్తారు. కనుక ఇప్పడు దయాహృదయ పాత్ర కూడా సమాప్తమైపోయింది. ఇంతవరకు తండ్రి సంబంధము ద్వారా పిల్లలు నిర్లక్ష్యంగా ఉండినా, వయ్యారాలు చేసినా ముందుకు తీసుకెళ్లారు. కానీ ఇప్పుడు సద్గురువు రూపంలో ఎలాగైనా పిల్లలను పావనంగా తయారుచేసి వెంట తీసుకెళ్లే పాత్ర నడుస్తూ ఉంది. ఇంతవరకు తండ్రి పిల్లల నిర్లక్ష్యాన్ని, వయ్యారాలను చూచినా మళ్లీ ప్రేమతో అర్థము చేయిస్తూ నడిపిస్తూ వచ్చారు. ఇప్పుడు ఆ రూపము సద్గురువుకు ఉండదు. సద్గురువు రూపంలో సద్గురువు కనుక సత్-సంకల్పము, సత్-వచనము, సత్-కర్మలు చేయించి సత్యంగా తయారు చేయువారిగా ఉంటారు. అది జ్ఞానము ద్వారా కావచ్చు లేక పురుషార్థము ద్వారా చేయవచ్చు లేక శిక్షలు విధించుట ద్వారా తయారు చేయవచ్చు. సద్గురువు బాల్య చేష్టలను, నిర్లక్ష్యాన్ని చూసేవారిగా ఉండరు. కనుక ఇప్పుడు సమయాన్ని మరియు తండ్రి రూపాన్ని తెలుసుకోండి. తండ్రి అంతిమ స్వరూపాన్ని అర్థము చేసుకోకుండా బాల్యతనపు నిర్లక్ష్యముతో స్వయాన్ని మోసగించుకొని కూర్చుండిపోరాదు. కనుక చాలా అప్రమత్తంగా ఉండాలి.

**03-05-1972**

ఇప్పుడు తమ ఆసురీ సంస్కారాలను భస్మము చేసుకునే ధైర్యము చేసి సంహార రూపముగా అయితే అభినందనలు. ఇప్పుడు సూక్ష్మ శిక్షలతో పాటు స్థూల శిక్షలు కూడా ఉంటాయని గుర్తుంచుకోండి. కేవలం సూక్ష్మంగా లభిస్తాయని భావించకండి.



రోజురోజుకు ఎక్కువవుతూ ఎక్కువగా లభిస్తూ ఉంటాయి. కానీ ఈశ్వరీయ మర్యాదల అనుసారము ఎవరైనా అమర్యాదకరమైన కర్తవ్యాలు చేస్తూ, మర్యాదలను ఉల్లంఘిస్తే వారు శిక్షలను కూడా అనుభవించవలసి వస్తుంది. తర్వాత ఏమవుతుంది? తమ దైవీ పరివారపు స్నేహ సంబంధాల నుండి వంచితులుగా అవ్వవలసి వస్తుంది. అంతేకాక వర్తమాన సమాప్తి సమయపు ఖజానా ఏదైనా ప్రాప్తి అవుతుందో దాని నుండి కూడా వంచితులుగా అవ్వవలసి వస్తుంది. కనుక ఇప్పుడు బాగా ఆలోచించి అర్థము చేసుకొని ప్రతి అడుగు వేయండి. అటువంటి సమయము శక్తుల ద్వారా స్థాపన అవుతూ ఉంది. ముందు నుండే అప్రమత్తము చేయాలి కదా. తర్వాత ఇదేదో కొత్త విషయము, ఇలా ఉంటుందని మేము భావించలేదని అనకండి. అందుకే ముందు నుండే వినిపిస్తున్నారు. సూక్ష్మ నియమాలతో పాటు స్థూల నియమాలు కూడా ఉన్నాయి. పొరపాటును బట్టి శిక్ష ఉంటుంది. మీరు నియమాలను తయారు చేయువారైతే(లా మేకర్లు) నియమాలను ఉల్లంఘించకండి. మీరే అనగా లా మేకర్లే నియమాలను ఉల్లంఘిస్తే లాఫుల్ రాజ్యాన్ని ఎలా నడిపించగలరు? కనుక ఇప్పుడు స్వయాన్ని లా మేకర్‌గా భావించి ప్రతీ అడుగు నియమానుసారము వేయండి అనగా శ్రీమతము ప్రమాణంగా నడవండి. మన్మతాన్ని కలపకండి. మాయ శ్రీమతాన్ని మార్చి మన్మతాన్ని కలిపి దానినే శ్రీమతంగా భావించే బుద్ధినిస్తుంది. కనుక సదా పరిశీలనా శక్తిని ఉపయోగించండి. ఎక్కడైనా స్వయాన్ని పరిశీలించుకోవడంలో తేడా వచ్చిందంటే స్వయానికి స్వయము నష్టము కలిగించుకుంటారు. కనుక ఎప్పుడైనా ఎక్కడైనా పరిశీలించుకోలేకుంటే నిమిత్తంగా ఉన్న శ్రేష్ఠ ఆత్మల నుండి సహయోగం తీసుకోండి. ఇది శ్రీమతమా? లేక మన్మతమా? అని స్పష్టం చేయించుకోండి. ఆ తర్వాతనే ఆచరణలోకి తీసుకు రండి.

**10-05-1972**

చాలా సరళచిత్తులుగా అవ్వండి. కానీ ఎంత సరళచిత్తులో అంత సహనశీలురుగా ఉన్నారా? లేక సహనశీలతే సరళత అనుకుంటున్నారా? సరళతతో పాటు ఇముడ్చుకునే శక్తి, సహనము చేయు శక్తి కూడా కావాలి. ఒకవేళ ఇముడ్చుకునే శక్తి, సహనము చేయు శక్తి లేకుంటే సరళత చాలా భోళా రూపాన్ని(అమాయకత) ధారణ చేస్తుంది. అప్పుడప్పుడు భోళాతనము చాలా ఎక్కువగా నష్టపరుస్తుంది. కనుక అటువంటి సరళచిత్తులుగా కూడా కాకండి. తండ్రిని కూడా భోళానాథుడని అంటారు కదా. కానీ ఎదుర్కోలేనంత భోళా కాదు. తండ్రి భోళానాథునితో పాటు ఆల్‌మైటీ అథారిటీ (సర్వశక్తివంతుడు) కూడా కదా. కేవలం భోళానాథుడు కాదు. ఇక్కడ శక్తి స్వరూపాన్ని మరచి కేవలం భోళాగా అయినారంటే మాయ తుపాకీ గుండు తగుల్తుంది. వర్తమాన సమయంలో భోలాతనము కారణంగా మాయ తుపాకీ గుండ్లు ఎక్కువగా తగుల్తున్నాయి. ఇప్పుడు ఎటువంటి శక్తి స్వరూపులుగా అవ్వాలంటే మాయ ఎదుర్కొనే ముందే నమస్కారము చేయాలి, ఎదుర్కోలేక పోవాలి. చాలా సావధానంగా, హెచ్చరికగా, వివేకవంతులుగా ఉండాలి.

కర్మ(తప్పు) చేశాను, పశ్చాత్తాపపడ్డాను, క్షమాపణ అడిగాను, ముక్తమైపోయామని కూడా కొంతమంది భావిస్తారు, కానీ అలా కాదు. ఎవరు ఎంతగా క్షమాపణ అడిగినా, పాప కర్మ లేక వ్యర్థ కర్మ ఏదైతే జరిగిందో దాని మచ్చ(గుర్తు) తొలగిపోదు. మచ్చ తప్పకుండా పడ్తుంది. రిజిస్టరు స్వచ్ఛంగా, శుద్ధంగా ఉండదు. అందువలన తప్పు జరిగిపోయింది, క్షమాపణ పొందేశాను అని కూడా అనరాదు. ఈ విధానాన్ని కూడా అనుసరించకండి. మీ సంకల్పములో, వృత్తిలో, స్మృతిలో కూడా ఎలాంటి పాప సంకల్పము రాకూడదు. ఇదే మీ కర్తవ్యము. అటువంటివారినే బ్రాహ్మణులు అనగా పవిత్రులని అంటారు.



ఒకవేళ వృత్తి, స్మృతి లేక సంకల్పములో ఎటువంటి అపవిత్రత ఉన్నా బ్రాహ్మణత్వ స్థితిలో స్థితమవ్వలేరు. కేవలం నామమాత్రపు బ్రాహ్మణులవుతారు. కనుక అడుగడుగులో అప్రమత్తంగా ఉండండి. సంతోషంతో పాటు శక్తులు కూడా జతలో ఉంచుకోండి. విశేషతలతో పాటు బలహీనతలు కూడా ఉంటే ఒక్క బలహీనత అనేక విశేషతలను సమాప్తం చేసేస్తుంది. కనుక మీ విశేషతలను ప్రత్యక్షము చేసేందుకు బలహీనతలను సమాప్తం చేసెయ్యండి. ఒకవేళ సేవ జరుగునప్పుడు ఏదైనా డిస్‌సర్వీసు జరిగిందంటే డిస్‌సర్వీసు ప్రత్యక్షమైపోతుంది. ఎంత అమృతమున్నా అందులో ఒక్క చుక్క విషము పడినా అమృతమంతా విషమైపోతుంది. ఎంత సేవ చేసినా ఒక చిన్న తప్పు డిస్‌సర్వీసుకు కారణమైపోతుంది. సర్వీసును సమాప్తం చేసేస్తుంది. కనుక మీ పై, మీ సర్వీసు పై చాలా అటెన్షన్ ఉంచండి.

**30-05-1973**

ఒకవేళ పురుషుడు ప్రకృతి ఆధారంగా నడుస్తే ఆ పురుషుని ఏమంటారు? సమయం కూడా ప్రకృతే కదా? కనుక పురుషుడు ప్రకృతి ఆధారం పై నడుస్తూ ఉంటే ఆ పురుషుని(ఆత్మను) పాస్ విత్ ఆనర్ అని అంటారా? సమయం నెట్టే(తోస్తే) నడిచేవారిని ఏమంటారు? సమయం తోస్తే అనగా సమయం వచ్చినప్పుడు నడిచేవారిగా అవుతాము అని అనుకుంటున్నారా? వర్తమాన సమయంలో సంఘటన చాలా బలహీనంగా ఉంది. మెజారిటీ అందరూ బలహీనంగా ఉన్నారు. మంచిది. అయినా జరిగిందేదో జరిగిపోయింది. కానీ ఇప్పటి నుండి మిమ్ములను మీరే పరివర్తన చేసుకోండి. ఇప్పుడింకా సమయముంది. కానీ చాలా తక్కువగా ఉంది. ఇప్పుడైతే బాప్‌దాదా, సహయోగం చేయు శ్రేష్ఠ ఆత్మలు, మీ పురుషార్థీ ఆత్మలకు ఒకటికి వేయి రెట్లు సహయోగమిస్తూ,

ఆధారమునిస్తూ, స్నేహమునిస్తూ, సంబంధ రూపములో బలమునిస్తూ ముందుకు నడిపించవచ్చు. కానీ కొంత సమయం తర్వాత ఈ లిఫ్ట్ లభించుట సమాప్తమైపోతుంది. కనుక ఇప్పుడే ఏమేమి తీసుకోవాలో అది తీసుకోండి. తర్వాత తండ్రి రూపంలో స్నేహము మారి సుప్రీం జస్టిస్ రూపమైపోతుంది.

జస్టిస్ ముందు ఎంత స్నేహ సంబంధాలున్నా నియమమంటే నియమమే. ఇప్పుడైతే ప్రేమనిచ్చే సమయము. తర్వాత నియమాల సమయంగా ఉంటుంది. అప్పుడు లిఫ్ట్ లభించదు. ఇప్పుడు ప్రాప్తి పొందే సమయం. కొంత సమయం తర్వాత ప్రాప్తి సమయం మారి పశ్చాత్తాప సమయం వచ్చేస్తుంది. అప్పుడేమైనా మేల్కొంటారా ? అయినా బాప్‌దాదా పిల్లలందరికీ చెప్తూ ఉంటారు - ఈ కొద్ది సమయంలో చాలా సమయపు ప్రాలబ్ధము తయారు చేసుకోండి. సమయం కోసం ఎదురు చూస్తూ నిర్లక్ష్యము చేయకండి. మన ప్రతి కర్మ 84 జన్మల రికార్డును నింపుటకు ఆధారమని సదా గుర్తుంచుకోండి.

**15-07-1973**

ఇప్పుడిప్పుడే ఒక సెకనులో ఎలాగైతే స్థూల శరీరం ద్వారా ఎక్కడికైనా వెళ్లుటకు సైగ లభించగానే వెళ్లడం, రావడం రెండూ సహజంగా అనుభవమవుతాయో అలా ఈ దేహ స్మృతి నుండి భిన్నమై బుద్ధి ద్వారా వెళ్లడం, రావడం ఈ రెండూ సహజంగా అనుభవం అవుతాయా? అనగా ఒక్క సెకండులో అలా చెయ్యగలరా? ఎప్పుడు కావాలంటే అప్పుడు శరీరాన్ని ఆధారంగా తీసుకుంటూ, ఎప్పుడు కావాలంటే అప్పుడు శరీర ఆధారాన్ని వదిలి తమ అశరీరి స్వరూపములో స్థితులవ్వాలి. అటువంటి అనుభవాన్ని నడుస్తూ-తిరుగుతూ చేస్తూ ఉన్నారా? ఎలాగైతే శరీరాన్ని ధారణ చేశారో అలా శరీరము నుండి అతీతంగా అవ్వాలి. ఈ రెండిటిని ఒకేలా అనుభవము చేస్తున్నారా? ఈ అనుభవమే అంతమ పేపర్‌లో



ఫస్ట్ నెంబర్ వచ్చేందుకు ఆధారము. అంతిమ పేపర్ (పరీక్ష) ఇవ్వడానికి ఇప్పటి నుండే తయారుగా ఉన్నారా? తయారవుతూ ఉన్నారా? ఎలాగైతే వినాశనం చేసేవారు ఒక్క సైగ లభించగానే తమ కార్యాన్ని సంపన్నంగా చేస్తారో అనగా వినాశకారీ ఆత్మలు ఎంత ఎవర్‌రెడీగా ఉన్నారంటే ఒక సెకండు సైగ ద్వారా తమ కార్యాన్ని ఇప్పుడు కూడా ప్రారంభము చేయగలరు. అయితే విశ్వ నవ నిర్మాణం చేసే అనగా స్థాపనకు నిమిత్తంగా ఉన్న ఆత్మలైన మీరు అలా ఎవర్‌రెడీగా ఉన్నారా? వినాశకారులకు సైగ లభించే విధంగా మీ స్థాపనా కార్యాన్ని చేశారా?

**27-05-1974**

ఇప్పుడు సంపూర్ణ స్థితి లేక సంపూర్ణ రిజల్టు సమయం సమీపంగా వస్తున్నది. బాప్‌దాదా తమ నోటి ద్వారా రిజల్ట్ అవుట్ చేయరు. ఏ కాగితం పైన లేక బోర్డు పైన వ్రాయరు. అయితే రిజల్టు ఎలా అవుట్ అవుతుంది? మీకు మీరే మీ యోగ్యతలను బట్టి, మీ నిశ్చితమైన నెంబరును అనుసరించి స్వయం యోగ్యులుగా అర్థం చేసుకుంటారు లేక నిరూపిస్తారు. స్వతహాగానే వారు స్వయం పట్ల ఫైనల్ రిజల్టు నెంబరు గురించి ఆలోచించినప్పటికీ వారి నోటి ద్వారా వినిపించబడ్తుంది, నడవడిక ద్వారా కనిపిస్తుంది. ఇప్పటి వరకు రాయల్ పురుషార్థుల రాయల్ భాష నడుస్తున్నది. కానీ కొద్ది సమయంలో రాయల్ భాష రియల్‌గా(సత్యంగా) అయిపోతుంది. కల్పం ముందు కూడా రాయల్ పురుషార్థులు ఎంతగా స్వయాన్ని తయారు చేసుకోవడంలో పురుషార్థం చేసినా సత్యతా రూపీ దర్పణం ముందు రాయల్ కూడా రియల్‌గా కనిపిస్తుందని మహిమ ఉందో, అలా ముందు ముందు ఈ విధమైన సత్యమైన మాట, సత్యమైన వృత్తి, సత్యమైన దృష్టి, సత్యమైన వాతావరణము, సత్యమైన వాయుమండలము, సత్యమైన సంఘటన ప్రసిద్ధంగా కనిపిస్తాయి అనగా బ్రాహ్మణ పరివారం ఒక అద్దాల మహలుగా అయిపోతుంది. అటువంటి అంతిమ ఫలితము స్వతహాగా అవుట్ అవుతుంది.

ఇప్పుడైతే పెద్ద పెద్ద మచ్చలు కూడా దాచడంతో దాగిపోతున్నాయి ఎందుకనగా ఇప్పుడింకా అద్దాల మహల్ తయారు కాలేదు. నలువైపులా మచ్చ స్పష్టంగా కనిపిస్తుంది. ప్రక్కన పెట్టినచో మచ్చ దాగిపోతుంది. స్వయాన్ని అద్దం ముందుకు తీసుకొని రావడం వలన పాపం ఒక మూలగా దాగి ఉంటుంది. మాయం అవ్వడం లేదు, ఒక మూలగా ఉండడం వలన కనిపించడంలేదని సంతోష పడిపోతున్నారు. బాబా కూడా పిల్లల కళ్యాణకారులైనందున తెలిసినా తెలియనట్లు ఉంటున్నారు. ఒకవేళ “ ఈ మచ్చ మీలో ఇంత సమయం నుండి, ఈ రూపంలో ఉందని నాకు తెలుసు ” అని బాబా చెప్పినట్లయితే వినిపించేవారి స్వరూపము ఎలా ఉంటుంది? వినిపించాలన్నా నోరు బంద్ అయిపోతుంది. ఎందుకనగా వినిపించేందుకు ఒక పద్ధతి ఉంది. బాబాకు అన్నీ తెలిసి ఉండినా ఎందుకు వింటున్నారు? ఎందుకనగా స్వయం ద్వారా జరిగిన కర్మలు లేక సంకల్పాలు స్వయం వర్ణించినప్పుడే అనుభవమనే మెట్ల పై పాదమునుంచగలరు. అనుభవం చేసుకోవడం, పశ్చాత్తాప పడడం, క్షమను తీసుకోవడం ఇవన్నీ ఒక్కటే. అందుకే వినిపించడం అనగా స్వయాన్ని తేలికగా చేసుకోవడం లేక పరివర్తన చేసుకునే విధి తయారయ్యింది. ఈ విధి ద్వారా పాపాల వృద్ధి తక్కువవుతుంది. కావున అద్దాల మహల్ తయారైన తర్వాత స్వయాన్ని స్పష్టంగా చూసుకుంటే రిజల్టు ఎలా ఉంటుందో తెలుసుకున్నారా? బాప్‌దాదా కూడా డ్రామా ప్రమాణంగా ఆ ఆత్మలకు స్పష్టం చేసి చూపిస్తారు. అప్పుడేం చేయగలరు? కావున అనుభవం ఆధారం పై స్పష్టంగా ఉండండి. అనగా బరువు నుండి స్వయాన్ని తేలికగా చేసుకోండి. అప్పుడే డబల్‌లైట్ స్వరూపము అనగా ఫరిస్తా లేక 'ఆత్మిక స్థితి' కి స్వరూపంగా తయారవ్వగలరు. ఇప్పుడింకా కొంత సమయముంది. ఇంతలో వినాశనము జరగదని అనుకోకండి. వినాశనము అకస్మాత్తుగా జరుగుతుంది. తయారుగా ఉన్నారా? అని



మిమ్ములను అడిగి రాదు. అంతా అకస్మాత్తుగా జరుగుతుంది. మీరందరూ బ్రాహ్మణులుగా కూడా ఎలా అయ్యారు? అకస్మాత్తుగా సందేశము లభించింది. ప్రదర్శన చూశారు, సంబంధ సంపర్కములోకి వచ్చారు, పరివర్తనయ్యారు. ఈ తారీఖున బ్రాహ్మణులుగా అవుతామని అనుకున్నారా ఏమిటి? అకస్మాత్తుగా అయిపోయారు కదా! కావున పరివర్తన కూడా అకస్మాత్తుగా జరుగుతుంది. మిమ్ములను మాయ ముందే నిర్లక్ష్యులుగా తయారు చేస్తుంది. మేమైతే 2000 కు సమాప్తం అయిపోతుందని అనుకున్నాము, అది కూడా పూర్తయిపోయింది. ఇప్పుడు కొంచెం విశ్రాంతి తీసుకుంటామని అనుకుంటారు. ముందు ముందు మాయ తన ఇంద్రజాలమును వ్యాపింపజేసి నిర్లక్ష్యులుగా తయారు చేస్తుంది. ఏ విషయంలోనైనా, సేవలోనైనా, యోగంలోనైనా, ధారణలోనైనా, సంబంధ-సంపర్కంలోనైనా ' ఇలాగే నడుస్తుంది, ఇలాగే జరుగుతుంది' అని మాయ ముందే నిర్లక్ష్యులుగా తయారుచేసే ప్రయత్నం చేస్తుంది. తర్వాత అకస్మాత్తుగా వినాశనం జరుగుతుంది. తర్వాత బాప్‌దాదా ఇలా జరుగుతుందని చెప్పలేదు, ఇలా కూడా జరుగుతుందా ఏమిటి? అని అనకండి. కావున ముందే వినిపిస్తున్నారు. ఎప్పుడూ ఏ విషయంలోనూ నిర్లక్ష్యులుగా అవ్వకండి. నాలుగు సబ్జక్టులలో జాగరూకులై ఇప్పుడిప్పుడే ఏమి జరిగినా సదా హెచ్చరికగా ఉండండి. ఆ సమయంలో “బాప్‌దాదా ఇప్పుడే రండి, తోడు నిభాయించండి, కొంచెం శక్తినివ్వండి” అని అనకండి.

వర్తమాన సమయంలో బాబాకు సహయోగం చేసే ఎవర్‌రెడీ గ్రూపు కావాలి. ప్రతీ గ్రూపుకు ఏదో ఒక విశేషత లేక గుర్తు ఉంటుంది కదా! అదే విధంగా ఎవర్‌రెడీ గ్రూపుకు గుర్తు ఏమిటో తెలుసా? లౌకిక మిలట్రీకి కూడా గుర్తు ఉంటుంది కదా. ప్రతీ గ్రూపుకు తమ మెడల్ ఉంటుంది. ఈ ఆత్మిక మిలిట్రీ ఎవర్‌రెడీ గ్రూపు మెడల్ ఏమిటి? స్థూలమైన బ్యాడ్జియా? అది ఇక్కడ సర్వీసు చేయుటకు సహజ

సాధనము మరియు సదా తోడు ఉండే సాధనము. కానీ ఫస్టు గ్రూపు వారి మెడల్ లేక గుర్తు విజయమాల. ఒకటి విజయమాలలో కూర్చబడేవారి ఎవర్‌రెడీ గ్రూపు. ఈ నిశ్చయం మరియు నషాలో సదా విజయమాల ఉంది. "సదా విజయీ" ఇదే మాలకు మొదటి గుర్తు. ఈ విధంగా ఎవర్‌రెడీ పిల్లలు ఈ స్మృతి ద్వారా సదా అలంకరించబడి ఉంటారు. రెండవ గుర్తు సదా సాక్షి మరియు సదా సాథీ(తోడు) స్థితిని కవచంగా ధరించి ఉంటారు. సర్వశక్తులు ఎవర్‌రెడీ వారికి ఆర్డర్ లభించగానే అమలు చేసే సాథీలుగా ఉంటాయి. ఆర్డర్ చేయగానే ప్రతీ శక్తి నమస్కారం చేస్తుంది. వారి మస్తకం సదా మస్తకమణి అనగా ఆత్మ మెరుస్తూ కనిపిస్తుంది. వారి నయనాలు ఆత్మిక లైట్ మరియు మైట్ ఆధారంతో సర్వ ఆత్మలకు ముక్తి - జీవన్ముక్తి మార్గమును చూపించుటకు నిమిత్తంగా అవుతాయి. వారి హర్షితముఖము అనేక జన్మల అనేక దు:ఖాలను మరిపించి ఒక్క సెకండులో అందరినీ హర్షితంగా చేస్తుంది. ఈ విధమైన ఎవర్‌రెడీ గ్రూపేనా? విజయమాల కంఠంలో ఉందా? లేక యుక్తులను ఇతరుల నుండి తీసుకుంటున్నారా? శాస్త్రాలను తొలగించి మరలా సమయం వచ్చినప్పుడు శస్త్రాలను అడుగుతున్నారా? అటువంటి భికారులు మహాదానులుగా, వరదానులుగా ఎలా కాగలరు? భికారులు భికారీలకు ఏమి ఇవ్వగలరు? ఎవర్‌రెడీ గ్రూపుకు యోగ్యంగా అయ్యానా? అని స్వయాన్ని పరిశీలించుకోండి. ఒకటి ఆర్డర్ చేయడం, రెండవది అచరణలోకి తీసుకు రావడం. ఈ విధమైన బలహీనులుగా లేరు కదా! ఇప్పుడు కొంచెం పరివర్తన చేసుకోవచ్చు కానీ కొంచెం సమయం తర్వాత పరివర్తన చేసుకునే సమయం కూడా సమాప్తమైపోతుంది. ఎవరు ఎంత పురుషార్థం చేస్తారో, అదే మిగులుతుంది. మరలా ఎన్ని అర్జీలు పెట్టుకున్నా ఫలితం ఉండదు, వ్యర్థమైపోతుంది.



అందువలన బాప్‌దాదా సమయానికి కొద్దిగా ముందే వార్నింగ్ ఇస్తున్నారు. దీని ద్వారా వెనుక వచ్చేవారు కూడా బాబాను నిందించలేరు. అందువలన ప్రతీ సెకండు, ప్రతీ సంకల్పం యొక్క మహత్వం తెలుసుకొని, మిమ్ములను మీరు ఉన్నతంగా చేసుకోండి. పరిశీలించే శక్తిని స్వయం పట్ల, సేవ పట్ల ప్రయోగించండి. అప్పుడే బలహీనతలను తొలగించుకోగలరు. అంతేకాక అందరి కోరికలను సంపన్నం చేసి వారి పట్ల మహాదానులుగా, మహావరదానులుగా అవుతారు.

**23-05-1974**

ఈ రోజులలో రాయల్ పురుషార్థుల రాయల్ స్లోగన్ ఏది? రాయల్ పురుషార్థులని ఎవరిని అంటారు? ఎవరికైతే ప్రతి విషయంలో రాయల్టీ లేక సహజ సాధనాలు కావాలో వారిని ఆపేందుకు రాయల్ అన్న శబ్దం వాడుతారు. సాధనాల ఆధారంగా, ప్రాప్తుల ఆధారంగా పురుషార్థము చేసేవారిని ' రాయల్ పురుషార్థులు ' అని అంటారు. రాయల్టీకి రెండవ అర్థం కూడా ఉంది. ఎవరైతే ఇప్పుడు రాయల్ పురుషార్థులో వారు ధర్మరాజపురిలో రాయల్టీ కూడా చెల్లించాల్సి ఉంటుంది. రాయల్ పురుషార్థుల గుర్తులు ఎలా ఉంటాయి? వాటి ద్వారా నేను రాయల్ పురుషార్థిని కాదు కదా అని తెలుసుకోవచ్చు. ఇతరులను తెలుసుకోవడం కాదు, స్వయాన్ని తెలుసుకోవాలి. ఏ విధంగా రాయల్ పురుషార్థులు బహురూపులుగా, చతురంగా ఉంటారు. వారు సమయాన్ని బట్టి రూపాన్ని ధారణ చేస్తారు. కానీ రాయల్టీలో రియాల్టీ(సత్యత) ఉండదు, మిక్స్ అవుతుంది. వారు ఏకరస స్థితిలో తమను తాము ఫిక్స్ చేసుకోలేరు. ఇటువంటి రాయల్ పురుషార్థులు ఎటువంటి ఆటను ఆడతారు? 'అప్ అండ్ డౌన్(Up & Down) '. ఇప్పుడిప్పుడే చాలా ఉన్నత స్థితి, ఇప్పుడిప్పుడే అందరికంటే నీచ స్థితి. ఎగిరేకళలో కూడా హీరో పాత్రధారి, పడిపోయే కళ జీరోలో కూడా హీరో పాత్రధారిగా ఉంటారు.

## 04-07-1974

సదా ఇదే నిశ్చయం మరియు స్మృతిని ఉంచుకోండి - అనేకసార్లు తండ్రివారిగా అయ్యాను లేక మాయాజీత్‌గా అయ్యాను కనుక ఇప్పుడు మరలా అవ్వడంలో కష్టమేముంది? అని సమర్థతను ఉంచుకోండి. శ్రేష్ఠ ఆత్మనైన నేను విజయీ ఆత్మగా అయ్యే పాత్రను అనేకసార్లు అభినయించాననే స్మృతి స్పష్టంగా లేదా? ఒకవేళ స్పష్టమైన స్మృతి లేకుంటే తండ్రి ముందు స్వయాన్ని స్పష్టం చేయలేదని సిద్ధమౌతుంది. ఏదో కారణంగా తండ్రి ముందు కొంత దాచారు. కావున ఈ భయమనే భూతం కారణంగా దాగి ఉంది. “ నేను ఎవరో, ఎలా ఉన్నానో అలా తండ్రి వారిగా అయ్యాను” ఈ నిశ్చయంలో లోపం కారణంగా 'నేనే అనేకసార్లు తయారయ్యాను' అనే ఈ నిశ్చయం కూడా లేదు. కావున మొదట స్వయాన్ని తండ్రి ముందు స్పష్టం చేశానా? అని చెక్ చేసుకోండి. బాబా అన్నీ తెలిసినవారు, బాబాకు అన్నీ తెలుసు అని స్వయాన్ని, తండ్రిని సంతోషపరుస్తున్నారు. నేను అన్నీ తెలిసినవాడినని బాబాకు తెలియదా? బాబా మరచిపోయారని మీరేమైనా గుర్తు తెప్పిస్తున్నారా? కావున ఒక ఈశ్వరీయ నియమం లేదా మర్యాద ఉంది - ఎవరైనా ఒక్క మర్యాదను పాలన చేయకపోయినా మర్యాదా పురుషోత్తములుగా కాలేరు. కావున కారణాన్ని నివారణ చేయండి. తండ్రి ముందు దాచడం వలన, ఒక దాని మీద లక్ష రెట్ల బరువు ఎక్కడం వలన, ఇంతవరకు స్వయాన్ని తేలికగా చేసుకోకుంటే ఏమౌతుందో ఆలోచించండి. ఒక తప్పు వెనుక అనేక తప్పులు చేయడం వలన, ఒక మర్యాదను ఉల్లంఘించడం ద్వారా అనేక మర్యాదల ఉల్లంఘన జరగడం వలన ఇన్ని లక్షల రెట్ల భారము ఎక్కడం వలన ఎక్కేకళలోకి ఎలా అడుగు వేయగలరు? అంతేకాక గమ్యానికి సమీపంగా ఎలా రాగలరు? లౌకిక ప్రపంచంలో కూడా ఏదైనా వస్తువును దాచేవారికి ఏ టైటిల్ ఇస్తారు? చిన్న వస్తువును దాచిన



వారినైనా దొంగల లిస్టులో లెక్కిస్తారు కదా? కావున ఎప్పటివరకైతే ఇటువంటి సంస్కారముంటుందో బాప్‌దాదా ముందు అసత్యం చెప్పడం, ఏ విషయాన్నైనా అలాగే నడిపించడం ఉంటుందో దానికి ఎంత పాపముంటుందో మీకు తెలుసా? ఈ విధంగా అనేక ప్రకారాలైన చరిత్రలను తండ్రి ముందు చూపిస్తూ ఉంటారు. అటువంటి చరిత్ర చూపించేవారు ఎప్పటికీ శ్రేష్ఠ చరిత్ర వంతులుగా అవ్వలేరు. తండ్రిని భోలానాథునిగా భావిస్తారు కదా! కావున దాగిపోతుందని, అలాగే నడుస్తుందని భావిస్తారు. కానీ తండ్రి రూపంలో భోలానాథునిగా ఉన్నారు, జత జతలో కర్మల లెక్కాచారాన్ని చుక్తా చేసే సమయంలో లాఫుల్ (Law Full)గా నియమ ప్రమాణంగా ఉంటారు. మరి ఆ సమయంలో ఏం చేస్తారు? స్వయాన్ని దాచగలరా? రక్షించుకోగలరా?

## 11-07-1974

ఏ సమయంలో అయితే వృత్తి, దృష్టి చంచలం అవుతున్నాయో ఆ సమయంలో స్వయాన్ని “ నేను సర్వ సంబంధాల, సర్వ రసాలను తండ్రి ద్వారా ప్రాప్తి చేసుకోలేదా?” అని ప్రశ్నించుకోవాలి. ఏదైనా రసం ఉండిపోయిందా? దాని కారణంగా దృష్టి, వృత్తి చంచలం అవుతున్నాయా? ఏ సంబంధంలోనైతే వృత్తి, దృష్టి చంచలం అవుతున్నాయో ఆ సంబంధపు అనుభూతి తండ్రి నుండే అనుభవం చేస్తే అప్పుడిక మీ దృష్టి మరోవైపు వెళ్తుందా? ఆడవారికి మగవారి పైన, మగవారికి ఆడవారి పైన దృష్టి వెళ్తే తండ్రి అన్ని రూపాలను ధారణ చేయలేరా? ప్రియుడు లేక ప్రియురాలి రూపంలో కూడా మీరు బాబాకు ప్రియుడు లేక ప్రియురాలిగా అయ్యి సదా సదా కాలానికి స్మృతిలోకి, సమర్థతలోకి తీసుకొచ్చే అతీంద్రియ సుఖాన్ని అనుభవం చేయలేరా? తండ్రితో సర్వ సంబంధాల అనుభవం మరియు స్నేహం అనుభవం అవ్వని కారణంగా దేహధారుల పై వృత్తి, దృష్టి

చంచలమవుతుంది. అటువంటి సమయంలో తండ్రిని ధర్మరాజు రూపంలో ఎదురుగా ఉంచుకోవాలి. అంతేకాక స్వయాన్ని ఒక రౌరవ నరకవాసీగా, పెంటలోని పురుగుగా భావించాలి. మాస్టర్ సర్వశక్తివంతుడెక్కడ, నేను ఎక్కడ. ఈ సమయంలో నేను ఎలా అయిపోయాను? అని స్వయాన్ని చూసుకోండి. రౌరవ నరకవాసి, పెంట పురుగు......... ఆ విధంగా స్వయం యొక్క రూపాన్ని మీ ఎదురుగా తెచ్చుకొని, నిన్న ఎలా ఉండినాను? ఇప్పుడెలా ఉన్నాను? అని పోల్చుకోండి. సింహాసనాధికారి నుండి ఏమైపోయాను? సింహాసనాన్ని, కిరీటాన్ని వదిలి ఏమి తీసుకుంటున్నాను? మురికి. మురికిని తీసుకుంటే ఆ సమయంలో ఏమైపోతారు? మురికిని చూసేవారు, ధారణ చేసేవారు ఎవరు? మురికి పనులు చేసేవారిని ఏమంటారు? బాధ్యత గల ఆత్మ నుండి జమాదార్‌గా(పాకీపని చేయువారిగా) అవుతారు. అలాంటివారిని బాబా అసలు తాకుతారా? స్నేహ దృష్టి ఇవ్వగలరా? వారి అర్జీలు అంగీకరిస్తారా? వారి ఫిర్యాదులు, విన్నపాలు వింటారా? ఇంత జ్ఞాన సంపన్నులైన తర్వాత కూడా వృత్తి, దృష్టి చంచలమౌతే వారిని భక్త ఆత్మల కంటే క్రిందికి పడిపోయిన ఆత్మలని అంటారు. భక్తులు కూడా ఏదో యుక్తితో తమ వృత్తిని స్థిరంగా ఉంచుకుంటారు. కనుక మాస్టర్ జ్ఞాన స్వరూపులు భక్త ఆత్మల కంటే క్రిందకు పడిపోతారు. అటువంటి ఆత్మలకు ఎవరైనా ప్రజలుగా అవుతారా? లేక స్వయమే ప్రజలుగా అవుతారా?

ముఖ్యంగా రెండు ఫిర్యాదులు ఉన్నాయి. ఒకటి - రెండు పార్టీలు కలిసినప్పుడు విశేషంగా ఇవే ఫిర్యాదులు ఉంటాయి. అందుచేత డ్రామానుసారంగా పదే పదే ఈ విషయాలు జరుగుతుంటాయి. పదే పదే తండ్రి ద్వారా ఇదే శిక్షణ లభించడం - ఇందులో కూడా లెక్కాచారము ఏర్పడుతుంది. అందువలన డ్రామానుసారంగా విశేష సేవ తీసుకోవడం, ఈ పాత్ర కూడా ఇప్పుడు సమాప్తమవుతూ ఉంది.



దీనిలో కూడా రహస్యముంది. ఇదే విషయాన్ని చాలాసార్లు అడుగుతూ ఉంటారు. వచ్చే సంవత్సరం ఈ ఫిర్యాదు ఉండదని ఈ సంవత్సరం ప్రతిజ్ఞ చేస్తారు. మరలా రెండవ సంవత్సరం కూడా మరలా అలాగే వచ్చే సంవత్సరం ఉండదని ప్రతిజ్ఞ చేస్తారు. ఇలా సంవత్సరాలు గడుపుతూ ఉంటే ఇది ఏ ఖాతాలోకి జమ అవుతుంది? బాప్‌దాదా ప్రతిజ్ఞను మర్చిపోయారని భావిస్తారు. బాప్‌దాదాకు అందరి ప్రతిజ్ఞలు బాగా గుర్తుంటాయి. కానీ బాప్‌దాదా పిల్లలను అగౌరవపరచరు. మీ ఎదురుగా కూర్చొని మీరు ప్రతిజ్ఞను నిలబెట్టుకోలేక పోయారని అంటే ఇది కూడా అగౌరవపరచడం అవుతుంది. శిరోకిరీటాలుగా తయారు చేస్తున్నారు, స్వయం కంటే ముందుంచుతున్నారు - ఇటువంటి ఆత్మలను ఎలా అగౌరవిస్తారు? అందువలన మందహాసం చేస్తూ ఉంటారు. అలాగని గుర్తుండదని కాదు. ఆత్మలనైతే నడిపిస్తారు - మీరు మా మనసులోని భావాన్ని అర్థం చేసుకోలేదు, మా భావమది కాదు, మాటలు అలా వచ్చేశాయి అని అంటారు. కానీ బాప్‌దాదాకు భావం యొక్క భావం కూడా తెలుసు. వారి నుండి దాచలేరు. టీచరైతే నా ద్వారా తప్పు జరిగిందనో, జరగవచ్చు అని భావిస్తారు. కానీ తండ్రి ద్వారా అయితే తప్పు జరగదు కదా. కనుక ఇప్పుడు చిన్న చిన్న విషయాలకు సమయం లేదు. అది కూడా వ్యర్థంలోకి జమ అవుతుంది. తండ్రి నుండి ఎంత శ్రమ తీసుకుంటున్నారో అంత రిటర్న్ ఇవ్వాల్సి వస్తుంది. వ్యక్త రూపంలో శ్రమ తీసుకున్నారు(33 సంవత్సరాలు 1936-69), అవ్యక్త రూపంలో కూడా ఎన్ని సంవత్సరాలైంది? ఇప్పుడు 6వ సంవత్సరం జరుగుతూ ఉంది. అవ్యక్త రూపంలో కూడా 6 సంవత్సరాలు ఈ విషయాల పైననే మీకు శిక్షణ లభిస్తూ ఉంది. ఇంకా అదే శిక్షణ అవసరమా? ఇప్పుడిది సేవ తీసుకునే సమయమా లేక రిటర్న్ ఇచ్చే సమయమా? ఒకవేళ రిటర్న్ ఇవ్వలేకపోతే ప్రజలను తయారు చేసుకోలేరు. కనుక ఇప్పుడు స్వయాన్ని శక్తివంతముగా

చేసుకోండి, జ్ఞాన సంపన్నులుగా చేసుకోండి. అనేక ప్రకారాల క్యూల(లైన్లు) నుండి స్వయాన్ని ముక్తులుగా చేసుకోండి. ఏవైతే యుక్తులు లభిస్తున్నాయో, వాటిని ఉపయోగించడం లేదు కనుక ముక్తులుగా అవ్వలేక పోతున్నారు.

**14-09-1974**

రోజురోజుకు ప్రకృతి ద్వారా ఏర్పడే పరిస్థితులు భయంకరంగా కనిపిస్తాయి. ఇంతవరకు ఈ పరిస్థితులు సాధారణంగా ఉన్నాయి. ఇక మీదట ప్రకృతి భయంకర రూపాన్ని ధారణ చేస్తుంది. అందులో విశేషమైన ఆపదలు అకస్మాత్తుగా దాడి చేస్తాయి. ఇప్పుడింకా కొంత సమయం ముందే తెలిసిపోతూ ఉంది(సైన్సు పరికరాల వలన). కానీ రాబోయే భయంకరమైన ప్రకృతి రూపం ఎలా ఉంటుంది? ఒకే సమయంలో ప్రకృతిలోని అన్ని(5) తత్వాలు ఒక్కసారిగా మరియు అకస్మాత్తుగా విజృంభిస్తాయి(దాడి చేస్తాయి). అప్పుడు ఏ విధమైన ప్రకృతి సాధనమూ రక్షించే పని చేయలేదు. ఇంకా ఆ సాధనాలు సమస్యా రూపంగా అయిపోతాయి. అటువంటి సమయంలో భయంకరమైన ప్రకృతి రూపాన్ని ఎదుర్కొనేందుకు ఏది అవసరమౌతుంది? మీరు మీ అకాల సింహాసనాధికారిగా, అకాలమూర్తిగా తయారవ్వడం ద్వారా, మహాకాలుడైన తండ్రి జత జతలో మాస్టర్ మహాకాల్ స్వరూపంలో స్థితమైనప్పుడు వాటిని ఎదుర్కోగలరు. మహా వినాశనం చూచేందుకు మాస్టర్ మాహాకాలునిగా అవ్వవలసి ఉంటుంది. మాస్టర్ మాహాకాలునిగా అయ్యేందుకు సహజ విధి ఏది? అకాల మూర్తిగా అయ్యేందుకు విధి - ప్రతీ సమయంలో అకాల సింహాసనం పై ఉ ండాలి. ఏ కొంచెం దేహాభిమానం ఉన్నా అది అకాల మృత్యువు సమానంగా అకాస్మాత్తుగా జరిగే దాడిలో ఓడింపజేస్తుంది.

**19-09-1974**

వర్తమాన సమయంలో ఆత్మిక దృష్టి, ఆత్మిక వృత్తిని అభ్యసించుట చాలా అవసరము. 75 శాతం పిల్లలు ఈ ఆత్మీయతను



అభ్యాసం చేయడంలో బలహీనంగా ఉన్నారు. మెజారిటీ పిల్లలు ఏదో ఒక ప్రకృతి ఆకర్షణకు వశీభూతమై పోతున్నారు. వ్యక్తులు, వైభవాలు అప్పుడప్పుడు తమ వశం చేసుకుంటున్నాయి. అందులో కూడా మనసా సంకల్పాల చక్రంలో చిక్కుకొని చాలా ఆందోళన చెందేవారున్నారు. ఈ ఆందోళన కారణంగా స్వయం నిరుత్సాహ పడి వ్యాకులపడ్తూ కూడా ఉన్నారు. వాస్తవంలో బ్రాహ్మణాత్మలు సంకల్పంలోనైనా వికారీ దృష్టి మరియు వృత్తి ఉంచినట్లయితే అటువంటి భావన ఉన్నవారు కూడా మహాపాపుల లిస్టులో వచ్చేస్తారు. బ్రాహ్మణులనగా దివ్యబుద్ధి వరదానంగా గలవారు, దివ్యనేత్రము(దివ్య దృష్టి) వరదానంగా ఉన్నవారు. ఇటువంటి దివ్యబుద్ధి, దివ్యదృష్టి గలవారు బుద్ధిలో సంకల్పం ద్వారా, దివ్య నేత్రంలో ఒక్క సెకండు కోసమైనా దృష్టి ద్వారా ఈ చర్మాన్ని లేక దేహాన్ని టచ్ కూడా చేయరు. దివ్యబుద్ధికి, దివ్య నేత్రానికి శుద్ధ ఆహార-వ్యవహారాలు శుద్ధ సంకల్పాలే. ఒకవేళ మీ శుద్ధ సంకల్పాలనే ఆహారం అనగా భోజనాన్ని వదిలి అశుద్ధ ఆహారాన్ని స్వీకరించారంటే అనగా సంకల్పాలకు వశీభూతులై పోతున్నారంటే అటువంటి మలేచ్ఛ(పాపి) భోజనం చేసేవారు మలేచ్ఛ ఆత్మలని(మహా పాపాత్మలని) పిలువబడ్తారు. అనగా మహాపాపులని, ఆత్మ ఘాతకులని పిలువబడ్తారు. అందువలన ఈ మహాపాపానికి దండన చాలా పెద్ద రూపంలో భోగించవలసి ఉంటుంది. అందువలన దివ్యబుద్ధి గలవారిగా, సదా శుద్ధ ఆహారిగా తయారవ్వండి. అర్థమయ్యిందా.

**27-09-1974**

ఆత్మకు ఆత్మిక మిలనము వాచా ద్వారా జరుగుతుందా లేక శబ్దానికి అతీతంగా ఆత్మిక మిలనము జరుగుతుందా? అంతిమ స్థితి వాచాకు అతీతంగా ఒక్క సెకండులో ఆత్మిక దృష్టి అనే మెరుపు ద్వారా జరుగుతుంది. 'మెరుపును చూపించండి (ఝలక్ దిఖ్‌లాదో)' అని

గాయనమేదైతే ఉందో అది కనుల ద్వారా మస్తక మణికి గల గాయనము. అంతిమ సమయంలో దృష్టితో తృప్తి పరుస్తారు, అందుకే ఈ గాయనముంది. మీలో ప్రతి ఒక్కరు లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్ స్థితిలో ఉంటే ఒకే స్థానంలో ఉంటున్నా మీరు మైట్ మరియు మైట్ ఇచ్చే కర్తవ్యం చేస్తారు. ఇందులో కూడా విశ్వ మహారాజులుగా అయ్యేవారు లైట్ మరియు మైట్ హౌసులుగా అవుతారు. రాజ్యపదవి పొందేవారి సంపర్కంలోకి వచ్చే షావుకార్లు మరియు ప్రజలు లైట్‌హౌస్‌గా కారు కానీ లైట్ స్వరూపంగా అవుతారు. లైట్ - మైట్‌కు మరియు లైట్-మైట్‌హౌస్‌కు రెండిటికి తేడా ఉంది. ఎంతవరకు విశ్వ సేవకులుగా కారో, అంతవరకు విశ్వ మహారాజులుగా కాలేరు. విశ్వ మహారాజులుగా అవ్వాలంటే 3 స్థితులు దాటవలసి ఉంటుంది. మొదటి స్థితి - ఒక్క సెకండులో అనంతమైన త్యాగులుగా అవ్వాలి - ఆలోచిస్తూ సమయాన్ని పోగొట్టుకునేవారు కాదు, కానీ వెంటనే ఒక్క దెబ్బతో తండ్రి పై బలిహారమయ్యేవారు. రెండవది - అనంతమైన నిరంతర అలసిపోని సేవాధారులు, మూడవది - అనంతమైన వైరాగులు. ఈ మూడు స్థితులు దాటువారే విశ్వమహారాజులుగా అవ్వగలరు. అంతేకాక చివర్లో లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్‌గా అవ్వగలరు. ఈ మూడు స్థితుల్లో ఏ స్థితి వరకు వచ్చాము అని స్వయాన్ని చెక్ చేసుకోండి. స్వయానికి స్వయమే జడ్జిగా అవ్వండి. ధర్మరాజు పురిలోకి వెళ్లుటకు ముందు ఎవరైతే స్వయానికి స్వయం జడ్జిగా అవుతారో వారే ధర్మరాజు పురములోని శిక్షల నుండి రక్షింపబడ్తారు.

తండ్రి కూడా తన పిల్లలను ధర్మరాజపురంలో చూడాలనుకోరు. ధర్మరాజు పురంలోని శిక్షల నుండి రక్షింపబడుటకు సహజ ఉపాయమేమిటో తెలుసా ? అజ్ఞాన కాలంలో కూడా "బాగా ఆలోచించి అర్థం చేసుకొని పని చేయండి" అనే సామెత ఉంది కదా. మొదట ఆలోచించండి తర్వాత కర్మలు చేయండి లేక మాట్లాడండి. ఒకవేళ



ఆలోచించి అర్థం చేసుకొని కర్మలు చేస్తే వ్యర్థ కర్మలకు బదులు ప్రతీ కర్మ సమర్థంగా అవుతుంది. కర్మకు ముందే ఆలోచించడమనగా సంకల్పము ఉత్పన్నమవుతుంది. ఈ సంకల్పమే బీజము. ఒకవేళ బీజము అనగా సంకల్పము శక్తిశాలిగా ఉంటే మాటలు, కర్మలు స్వతహాగా శక్తివంతముగా ఉంటాయి. అందువలన వర్తమాన సమయంలోని పురుషార్థంలో ప్రతి సంకల్పాన్ని శక్తిశాలిగా చేసుకోవాలి. సంకల్పాలే జీవితంలో శ్రేష్ఠమైన ఖజానాలు. ఎలాగైతే ఖజానాల ద్వారా ఏది కావాలంటే అది ఎంత కావాలంటే అంత ప్రాప్తి చేసుకోగలరో అలా శ్రేష్ఠ సంకల్పాల ద్వారానే సదాకాలానికి శ్రేష్ఠ ప్రాలబ్ధాన్ని పొందగలరు. సదా ఈ చిన్న స్లోగన్ స్మృతిలో ఉంచుకోండి - "ఆలోచించి, అర్థం చేసుకొని చెయ్యాలి, మాట్లాడాలి" ఇది గుర్తుంచుకుంటే సదాకాలం కొరకు శ్రేష్ఠ జీవితాన్ని తయారు చేసుకోగలరు. అంతేకాక ధర్మరాజు పురిలోని శిక్షల నుండి రక్షించుకోగలరు. జడ్జి పని ఏమిటి? ఆలోచించి, అర్థం చేసుకొని తీర్పు చెప్పడం. కనుక ప్రతీ సంకల్పంలో మీకు మీరే జడ్జిగా కండి. ఇలా ఉంటే స్వర్గంలో కూడా విశ్వమహారాజుల శ్రేష్ఠ పదవి ప్రాప్తి చేసుకోగలరు.

**26-10-1975**

బాప్‌దాదా పిల్లలందరి రిజిస్టర్లు చెక్ చేశారు. ఎవరైతే తమ కర్మల కథను వ్రాశారో, వారి రిజల్టు కూడా చూశారు. ఏమి చూశారంటే, చాలామంది ఆత్మలు భయము లేక సిగ్గుకు వశమై అసలు వ్రాయనే లేదు. వారు వ్రాయకపోయినా బాప్‌దాదా వద్ద నిరాకార, సాకార తండ్రి రూపంలో ప్రతి బిడ్డ రిజిస్టరు ప్రారంభం నుండి ఇప్పటివరకు స్పష్టంగా ఉంది. దీనినెవ్వరూ తుడి చేయలేరు. ఇంతవరకు రిజిస్టరులోని రిజల్టు విశేషంగా 3 విధాలుగా ఉంది - 1. దాచిపెట్టడం 2. ఎక్కడో ఒకచోట ఇరుక్కుపోవడం 3. నిర్లక్ష్యము లేక సోమరితనంతో సాకులు తయారుచేయడం. సాకులు చెప్పడంలో

చాలా తెలివిగలవారుగా ఉన్నారు. స్వయాన్ని, తమ తప్పులను దాచిపెట్టేందుకు చాలా అద్భుతమైన మాటలు తయారుచేస్తారు. ప్రారంభం నుండి ఇంతవరకు మాటలను సంగ్రహిస్తే ఈనాటి శాస్త్రాల సమానంగా ఒక పెద్ద శాస్త్రమే తయారైపోతుంది. తమ తప్పులను తప్పు అని అంగీకరించుటకు బదులు అవి తప్పులు కాదని యదార్థమైనవని ఋజువు చేయుటలో ఈనాటి నల్లకోట్లు ధరించిన వకీళ్ల సమానంగా వాదిస్తారు. మాయతో పోట్లాడుటకు బదులు ఇటువంటి కేసులు వాదించుటలో చాలా తెలివిగలవారిగా ఉన్నారు. అయితే ఇప్పుడు స్వయాన్ని సిద్ధము చేసుకోవడమనగా తండ్రి ద్వారా జన్మ-జన్మాంతరాలకు లభించు సర్వ సిద్ధుల ప్రాప్తి నుండి వంచితమగుట అని వారికి గుర్తుండదు. సిద్ధము చేయువారిలో తప్పకుండా జిద్దు చేసే సంస్కారం ఉంటుంది. ఇటువంటి ఆత్మలు సద్గతిని పొందలేరు. ఇంతవరకు మెజారిటీ ఆత్మలు మొదటి పాఠము అనగా మొదటి విషయమైన పవిత్ర దృష్టి మరియు సోదర వృత్తిలో ఫెయిల్ అవుతున్నారు. ఇంతవరకు ఈ మొదటి ఆజ్ఞను పాటించే ఆజ్ఞాకారీ పిల్లలు చాలా కొద్ది మంది మాత్రమే ఉన్నారు. పదే పదే ఈ ఆజ్ఞను ఉల్లంఘించినందు వలన తమ తల పై భారమెత్తుకుంటూ ఉంటారు. అందుకు కారణమేమంటే ముఖ్య సబ్జక్టైన పవిత్రత మహత్యము, అది పాటించకపోతే కలిగే నష్టము గురించిన జ్ఞానమూ వారికి తెలియదు. సంకల్పములో గానీ, కర్మలో గానీ ఏ దేహధారిలోనైనా ఇరుక్కున్నారంటే ఈ వికారీ దేహమనే సర్పాన్ని స్పర్శించినట్లవుతుంది అనగా వారు ఇంతవరకు చేసుకున్న సంపాదనంతా సమాప్తం చేసుకోవడమే అవుతుంది. జ్ఞానంలో ఎంత అనుభవమున్నా లేక స్మృతి ద్వారా శక్తుల ప్రాప్తిని ఎంత అనుభవం చేసి ఉన్నా లేక తనువు, మనసు, ధనములతో ఎంత సేవ చేసి ఉన్నా ఆ ప్రాప్తులన్నీ ఈ దేహమనే పామును స్పర్శించుట వలన ఎలాగైతే పాము విషముతో మనుష్యులు మరణిస్తారో, అలాగే ఇక్కడ ఈ



దేహమనే పామును స్పర్శించుట వలన చేసుకున్న సంపాదనంతా సమాప్తం చేసేస్తుంది. ఇంతకు ముందు రిజిస్టరులో చేసుకున్న సంపాదన పై నల్ల మచ్చ ఏర్పడుతుంది. ఆ మచ్చను తొలగించడం చాలా కష్టం. ఎలాగైతే యోగాగ్ని వెనుకటి పాపాలను భస్మం చేస్తుందో, అలా ఈ వికారీ భోగమును భోగించిన అగ్ని వెనుకటి పుణ్యమునంతా భస్మము చేసేస్తుంది. దీనిని సాధారణ విషయంగా భావించకండి. ఇది 5వ అంతస్థు నుండి క్రింద పడే విషయం. చాలామంది పిల్లలు ఇంతవరకు సోమరి సంస్కారానికి వశమై ఈ విషయాన్ని కఠినమైన తప్పుగా, పాప కర్మగా భావించడం లేదు. ఆ తప్పును ఎంత సాధారణ రూపంగా వర్ణిస్తారంటే కేవలం 4-5 సార్లు మాత్రమే ఈ తప్పు జరిగింది అని సాధారణ సమాచారం వినిపించినట్లు వినిపిస్తున్నారు. గమ్యము చాలా ఉన్నతమైనదని, ఇప్పుడే ఇది ఎలా సాధ్యమవుతుందని, ఇది జరుగుతూనే ఉంటుందని లోపల లక్ష్యముంటుంది.

కానీ ఈ రోజు బాప్‌దాదా ఇటువంటి పాపాత్మలకు, జ్ఞానమును గ్లాని చేయించేవారికి వార్నింగ్ ఇస్తున్నారు - ఈ రోజు నుండైనా ఈ తప్పును చాలా కఠినమైనదిగా భావించి తొలగించుకోకపోతే చాలా కఠినమైన శిక్షలకు అధికారులుగా అవుతారు. పదే పదే ఆజ్ఞను ఉల్లంఘించిన బరువు కారణంగా ఉన్నత స్థితికి చేరుకోలేరు. ప్రాప్తి చేసుకునేవారి లైనులో ఉండుటకు బదులు పశ్చాత్తాపపడే వారి లైనులో నిలబడి ఉంటారు. ప్రాప్తి చేసుకునేవారి జయ జయ ధ్వనులు వినిపిస్తాయి. ఆజ్ఞను ఉల్లంఘించే వారి కనుల నుండి, నోటి నుండి అయ్యో-అయ్యో అనే శబ్దాలు వెలువడ్తాయి. సర్వ ప్రాప్తులు పొందిన బ్రాహ్మణులు ఇటువంటి ఆత్మలను కులకళంకితుల లైనులో చూస్తారు. తాము చేసుకున్న వికర్మల నలుపుదనము వారి ముఖంలో స్పష్టంగా కనిపిస్తుంది. అందువలన ఇప్పటి నుండి ఈ భయంకరమైన తప్పును అనగా అత్యంత పెద్ద తప్పుగా భావించి ఇప్పుడే ఇంతకు ముందు చేసిన

తప్పులకు హృదయపూర్వకంగా పశ్చాత్తాపపడి, తండ్రికి స్పష్టంగా తెలిపి తమ బరువును దించుకోండి. మీ అంతకు మీరే కఠినంగా శిక్షించుకోండి. తద్వారా భవిష్యత్తులో శిక్షలు అనుభవించకుండా విడుదలైపోతారు.

ఒకవేళ ఇప్పుడు కూడా తండ్రి నుండి దాచి, స్వయాన్ని సత్యముగా ఉన్నామని ఋజువు చేసి అలాగే నడుచుకునేందుకు ప్రయత్నిస్తే చివర్లో మరియు ఇప్పుడు కూడా మీ మనసులో ఏం చేయాలి సంతోషముండదు, సఫలత లభించడం లేదు, సర్వ ప్రాప్తుల అనుభూతి కలగడం లేదు అని బాధతో అరుస్తూ ఉంటారు. ఇలా ఇప్పుడు కూడా అరుస్తూ ఉంటారు, చివర్లో కూడా అయ్యో నా భాగ్యము ఇంతేనా అని బాధతో అరుస్తూ ఉంటారు. కనుక ఇప్పుడు నిర్లక్ష్యముగా గడుపుట అనగా పదే పదే బాధతో అరవడమవుతుంది. ఇప్పుడు ఈ విషయాన్ని ఇలాగే నడిపిస్తూ ఉంటే మీ జన్మ-జన్మాంతరాల శ్రేష్ఠ భాగ్యాన్ని తగులబెట్టుకున్నట్లు అవుతుంది. అందువలన ఈ విశేషమైన మాటను గురించి విశేషమైన అటెన్షన్ ఉంచండి. సంకల్పములో కూడా ఈ విష సర్పాన్ని స్పర్శించకండి. సంకల్పములో స్పర్శించినా స్వయాన్ని మూర్ఛితులుగా చేసుకోవడమవుతుంది. కనుక పిల్లల రిజిస్టరులో విశేషంగా ఈ నిర్లక్ష్యాన్ని చూశారు. నిన్నటి రోజు ఏ ఏ విషయాలలో ఉన్నతమయ్యే కళకు బదులు ఆగిపోయే కళలోకి వస్తారో వినిపించాము. తీవ్రగతికి బదులుగా మధ్యమ గతిగా అయిపోతుంది - మెజారిటీ పిల్లల రిజల్టు ఇలా ఉంది. అందువలన ఇప్పుడు మీ అంతకు మీరే చెక్ చేసుకొని రియలైజ్ చేసుకోండి అనగా చివరి రియలైజేషన్ కోర్సు సమాప్తం చేయండి. మీకు మీరు మంచి రీతిగా, ప్రతీ సబ్జక్టులో అనేక విధాలుగా చెక్ చేసుకోండి. అన్ని మర్యాదలను, తండ్రి ఆజ్ఞలను, శ్రేష్ఠ మతాన్ని ఎంతవరకు జీవితంలో తీసుకొచ్చారో చెక్ చేసుకోండి అంతేకాక మధువన మహాయజ్ఞంలో సదా కొరకు బలహీనతలన్నిటిని



**అంతిమ ఆహుతి వేయండి. అర్థమయ్యిందా! ఇప్పుడు తండ్రి ప్రేమ స్వరూపానికి ఉల్టా లాభాన్ని తీసుకోకండి. లేకుంటే అంతిమ మహాకాలుని రూపం ముందు ఒక తప్పుకు వేయి రెట్లు పశ్చాత్తాపపడవలసి వస్తుంది.**

01-02-1976

ఇప్పుడు మీరు స్వయాన్ని నేను ఎటువంటి దీపపు పురుగును? అని ప్రశ్నించుకోండి. అనేక ప్రకారాల స్మృతుల చక్రాలు సమాప్తమైపోయాయా లేక ఇప్పటికీ ఇంకా ఏవైనా చక్రాలు తమ వైపు ఆకర్షిస్తున్నాయా? ఒకవేళ ఇంతవరకూ ఏవైనా వ్యర్థ స్మృతులనే చక్రాలలో తిరుగుతూ ఉంటే "స్వదర్శన చక్రధారి, సంగమ యుగీ బ్రాహ్మణులు" అనే బిరుదులు (టైటిళ్లు) పొందలేరు. ఎవరైతే స్వదర్శన చక్రధారులుగా లేరో, వారు భవిష్యత్తులో చక్రవర్తి రాజులుగా అవ్వరు. 63 జన్మలు భక్తిమార్గములో అనేక ప్రకారాల వ్యర్థ చక్రాలు తిరగడంలో సమయాన్ని పోగొట్టుకున్నారు. ఇప్పుడు సంగమ యుగంలో కూడా అవే సంస్కారాలు వద్దనుకున్నా ఎందుకు ఎమర్జ్ అవుతున్నాయి? చక్రాలు తిరుగుటలో ఏదైనా ప్రాప్తి అనుభవమవుతుందా లేక నిరాశ అనుభవమవుతుందా? 63 జన్మలు చక్రాలలో తిరుగుతూ అన్నీ పోగొట్టుకుంటూ స్వయాన్ని, తండ్రిని మర్చిపోతూ ఇప్పటికీ ఇంకా అలసిపోలేదా ? గమ్యం లభించినా చక్రాలలో తిరుగుతున్నారా? అవినాశి ప్రాప్తి లభిస్తున్నా వినాశి అల్పకాల ప్రాప్తులు ఇంకా ఆకర్షిస్తున్నాయా? ఇప్పటికీ ఏవైనా వేరే గమ్యాలు చూపించేవారు, ప్రాప్తి చేయించేవారు కనిపిస్తున్నారా? లేక శ్రేష్ఠ గమ్యము తెలిసి కూడా రాబోయే సమయము కొరకు అల్పకాలిక గమ్యాన్ని తయారుచేసి ఉంచుకున్నారా? ఇటువంటి చతురులు కూడా చాలామంది ఉన్నారు. తీసుకునే సమయంలో అన్నీ తీసుకోవడంలో చాలా తెలివిగలవారిగా ఉన్నారు కానీ వదిలేసే సమయంలో తండ్రి వద్ద చాతుర్యాన్ని చూపిస్తారు. ఏ చాతుర్యాన్ని? వదిలేసే సమయంలో అమాయకులుగా

అయిపోతున్నారు. “ఇంకా మేము పురుషార్థులమే కదా, ఆ సమయము వస్తే అవే వదిలిపోతాయి, పరిస్థితులు ఇలా ఉన్నాయి, లెక్కాచారం చాలా కఠినంగా ఉంది, వదలాలనే కోరుకుంటున్నాను, కానీ ఏం చెయ్యను? నెమ్మది నెమ్మదిగా వదిలిపోతాయి” - ఇలా అమాయకులై అనేక మాటలను(విషయాలను) తయారు చేస్తున్నారు. జ్ఞానసాగరులైన తండ్రికి కూడా జ్ఞానాన్నివ్వడం ప్రారంభిస్తారు. కర్మల గతి తెలిసిన వారికి కూడా తమ కర్మల కథలు వినిపిస్తారు. కానీ తీసుకునే సమయంలో చాలా చతురులుగా అయిపోతున్నారు. చాతుర్యంతో మీరు దయా హృదయులు, వరదాతలు నేను కూడా అధికారినే కనుక నాకు పూర్తి అధికారం లభించాలని అంటారు. తీసుకోవడంలో అయితే పూర్తిగా తీసుకోవాలి కానీ వదిలేయడంలో ఎంతో కొంత దాచుకోవాలి అనగా ఎంతో కొంత పాత సంస్కారాలు, స్వభావాలు, సంబంధాలు తోడుగా ఉంచుకోవాలని అనుకుంటారు కనుక చతురులైనట్లే కదా. తీసుకోవడమైతే పూర్తిగా తీసుకుంటారు కానీ ఇవ్వడంలో యథా శక్తిగా ఇస్తారు. ఇటువంటి చాతుర్యం చూపించేవారు ఏ ప్రాలబ్ధాన్ని పొందుతారు? ఇటువంటి చతురతను చూపించే పిల్లలకు డ్రామానుసారం ఏ చతురత జరుగుతుంది?

స్వర్గానికి అధికారులుగా అయితే అందరూ అవుతారు కానీ రాజధానిలో నంబరువార్‌గా ఉంటారు కదా. తండ్రి అందరికీ స్వర్గ వారసత్వాన్ని ఇస్తారు కానీ పదవి(సీటు) ప్రతి ఒక్కరికీ వారి నంబరు అనుసారమే ఉంటుంది. కనుక డ్రామానుసారం ఎటువంటి పురుషార్థమో అటువంటి పదవి స్వతహాగా ప్రాప్తి అవుతుంది. తండ్రి నంబరువారుగా తయారు చేయరు. చంద్ర వంశము వారికి వేరే చదువును చదివించడం లేదు. కొంతమందికి మహారథులని, కొంతమందికి అశ్వారూఢులని ముద్ర వేయడం లేదు. కానీ డ్రామానుసారం ఎవరు ఎలా ఎంతగా చేసుకుంటారో అలా అటువంటి



పదవినే ప్రాప్తి చేసుకుంటారు. అందువలన తీసుకోవడంలో ఎంత చతురులుగా అవుతారో, అలా ఇవ్వడంలో కూడా చతురులుగా అవ్వండి, అమాయకులుగా అవ్వకండి. ఒక్క యదార్థమైన గమ్యానికి బదులు వేరే ఏవైనా అల్పకాల గమ్యాలు ఇంతవరకు మిగిలి ఉన్నాయా? అని చెక్ చేసుకోండి. వద్దనుకున్నా బుద్ధి ఆ గమ్యాల వైపు వెళ్లడం లేదు కదా ? బుద్ధి ఎక్కడికైనా వెళ్తున్నదంటే ఇంకా ఏదో వేరే గమ్యము ఉంది అని అర్థమవుతుంది. కనుక హద్దులోని అన్ని గమ్యాలను చెక్ చేసుకొని ఇప్పుడు సమాప్తం చెయ్యండి. లేకుంటే ఈ గమ్యాలు సదాకాలానికి లభించే శ్రేష్ఠ గమ్యాన్ని దూరం చేసేస్తాయి. తండ్రి ఇలా చేయండి అని స్పష్టమైన శ్రీమతాన్ని ఇస్తున్నారు. కానీ పిల్లలు ఈ విధంగా అన్న దానిని ఏ విధంగా అని మార్చేస్తున్నారు. కనుక ఇప్పుడు ఏ విధంగా అన్న శబ్దాన్ని సమాప్తం చేసి బాబా ఎలా నడిపిస్తున్నారో అలా నడవండి.

## 03-05-1977

బాప్‌దాదా ఈ అనంతమైన అవినాశి డ్రామాలో విశేషంగా ఏ దృశ్యాన్ని చూస్తూ హర్షిస్తున్నారో తెలుసా? వర్తమాన సమయంలో బాప్‌దాదా బ్రాహ్మణుల విచిత్రమైన నవ్వు తెప్పించే దృశ్యాన్ని చూస్తున్నారు. పిల్లలు ఎలాగైతే ప్రభూ మీ లీలలు అపారమైనవి అని అంటారో, అలా తండ్రి కూడా పిల్లల లీలలు చాలా అద్భుతమైనవి, అనేక రకాల లీలలు అని అంటున్నారు. అన్నిటికంటే అద్భుతమైన లీలగా ఏది కనిపిస్తూ ఉందో మీకు తెలుసా? ఇప్పుడిప్పుడే చేయవలసింది చాలా ఉంది అని అంటారు కానీ ఏం చేస్తారు? అది స్వయానికి కూడా తెలుసు. ఎందుకు చేస్తున్నారో కూడా తెలుసు. ఎలాగైతే ఏదైనా ఆత్మ వికారాలకు వశమైనప్పుడు ఆ పరవశ ఆత్మ లేక తెలివి తప్పిన ఆత్మ ఏమంటుందో, ఏం చేస్తుందో ఎవ్వరికీ అర్థం కాదో బ్రాహ్మణులు కూడా అటువంటి లీలలు చేస్తారు. బాప్‌దాదా ఇటువంటి లీలను చూసి దయాహృదయులుగా కూడా అవుతారు దానితో పాటు

న్యాయాధికారిగా, సుప్రీం జడ్జిగా కూడా అవుతారు అనగా లవ్ అండ్ లా(ప్రేమ మరియు చట్టం) రెండిటినీ బ్యాలన్స్ చేస్తున్నారు. ఒకవైపు దయాహృదయులై తండ్రి సంబంధంలో రియాయత్(క్షమ) కూడా చేస్తారు అనగా 1, 2, 3 సార్లు క్షమిస్తారు కూడా మరోవైపు సుప్రీం జడ్జి రూపంలో కళ్యాణకారి అయినందున పిల్లల కళ్యాణార్థం ఈశ్వరీయ నియమాలు కూడా తెలుపుతారు. సంగమ యుగంలో అన్నిటికంటే పెద్ద అనాది నియమము(లా) ఏది? డ్రామా ప్లాను అనుసారం ఒకటికి లక్ష రెట్ల ప్రాప్తి అలాగే పశ్చాత్తాపము, భోగించడం కూడా లక్ష రెట్లు అవుతుంది. ఈ నియమము ఆటోమేటిక్‌గా నడుస్తూ ఉంటుంది. తండ్రి స్థూల సంప్రదాయమనుసారంగా ఈ కర్మకు ఈ నియమము, ఈ కర్మకు ఈ శిక్ష అని చెప్పడం, చేయడం ఉండదు. కానీ ఇది ఆటోమేటిక్ ఈశ్వరీయ మిషనరీ. దీనిని గురించి పిల్లలెవ్వరికీ తెలియదు. అందుకే కర్మల గతి అతిగుహ్యమైనదని గాయనం చేయబడింది.

సత్యమైన తండ్రికి మీ జీవిత నావను ఇచ్చేశారు. కనుక సత్యమైన తండ్రి జతలో ఉండే నావ కదులుతుంది కానీ మునగదు. తండ్రికి బాధ్యతనిచ్చేసి మళ్లీ వాపస్ తీసుకోకండి. నేను నడవగలనా అని అంటారు. అసలు 'నేను' అన్నది ఎక్కడి నుండి వచ్చింది? 'నాది' అన్న భావనను తొలగించుకోవడమనగా తండ్రివారిగా అవ్వడం. ఈ పొరపాటే, తప్పే చేస్తున్నారు. ఈ పొరపాటు చేస్తూ ఇందులోనే స్వయం చిక్కుకొని దుఃఖితులైపోతున్నారు. నేను చేస్తాను లేక నేను చేయలేను - ఈ దేహాభిమానంతో కూడిన 'నేను, నాది' అనే భావము ఉండరాదు. ఈ భాషను మార్చుకోండి. ఎప్పుడైతే నేను తండ్రివారిగా అయిపోయానో అప్పుడు బాధ్యత ఎవరిది? మా బాధ్యత కేవలం ఒక్కటే - తండ్రి ఎలా నడిపిస్తారో, అలా నడుస్తాను, తండ్రి చెప్పిందే చేస్తాను. ఎలాంటి స్థానంలో తండ్రి కూర్చోబెడ్తారో అక్కడ కూర్చుంటాను.



శ్రీమతంలో 'నాది' అనే మన్మతాన్ని మిక్స్ చేయకుంటే పశ్చాత్తాపానికి అతీతంగా ప్రాప్తి స్వరూపంగా అవుతారు అంతేకాక పురుషార్థం చేసే సహజ విధానాన్ని ప్రాప్తి చేసుకుంటారు అనగా సదా సద్బుద్ధిని ప్రాప్తి చేసుకుంటారు. స్వయాన్ని లేక ఇతరులను చూసి ఏమౌతుంది? ఇది కూడా అవుతుందా? ఇలా కూడా జరుగుతుందా? అని గాభరా పడకండి. దాని లోతుల్లోకి వెళ్లండి. ఎందుకనగా ప్రస్తుతము "అంతిమ సమయం" సమీపంగా ఉన్న కారణంగా ఒకవైపు అనేక ప్రకారాలైన మిగిలిన లెక్కాచారాలు, స్వభావ-సంస్కారాలు లేక ఇతరుల సంబంధ-సంపర్కాల రూపంలో బయటకు వస్తాయి. అనగా అంతిమ వీడ్కోలు తీసుకుంటాయి. కనుక బయటకు పోవునప్పుడు అనేక ప్రకారాలైన మానసిక పరీక్షల రూపంలో వచ్చు వ్యాధులను చూచి గాభరా పడకండి. కానీ ఈ అతి అంత్యానికి గుర్తుగా భావించండి. మరోవైపు అంతిమ సమయం సమీపిస్తున్న కారణంగా కర్మల గతి పూర్తయ్యే మిషనరీ కూడా తీవ్ర వేగంతో కనిపిస్తుంది. ధర్మరాజ పురంలోకి వెళ్లేందుకు ముందే ఇక్కడే మీరు చేసిన కర్మలు మరియు వాటి శిక్షల గురించిన చాలా సాక్షాత్కారాలు ఇప్పుడు కూడా అవుతాయి ఇక ముందు కూడా అవుతాయి. సత్యమైన తండ్రికి సత్యమైన పిల్లలై సత్యమైన స్థానంలో నివసిస్తూ(మధువనంలో) కొద్దిగానైనా అసత్య కర్మలు చేసినట్లైతే ప్రత్యక్ష శిక్షల సాక్షాత్కారాలు అనేక అద్భుత రూపాలలో అవుతాయి. బ్రాహ్మణ పరివారంలో లేక బ్రాహ్మణ భూమిలో కాలు నిలవదు. ప్రతీ మచ్చ స్పష్టంగా కనిపిస్తుంది, దాచుకోలేరు. చేసిన తప్పుల కారణంగా స్వయం మీ మనసే అలజడి చెందుతూ స్థిరంగా ఉండలేదు. మిమ్ములను మీరే శిక్షలను అనుభవించేందుకు పాత్రులుగా చేసుకుంటారు. ఇవన్నీ తప్పక జరుగుతాయి. అందువలన జ్ఞాన స్వరూపులై గాభరా పడకండి. అర్థమయ్యిందా. మాస్టర్ సర్వశక్తివంతులు గాభరా పడ్తారా?

11-05-1977

ఏమి జరిగినా సులభంగా, శరీరానికి అతీతంగా అయ్యేంత అభ్యాసులుగా అయ్యారా? ఈ అభ్యాసముందా? ఏ సంబంధాలు గానీ, సంస్కారాలు గానీ ఘర్షణ పడరాదు, ముందుకు పోకుండా వెనుకకు లాగరాదు. అందరూ వెళ్లాల్సిందే కానీ ఒకరు సులభంగా వెళ్తారు, మరొకరు యుద్ధం చేస్తూ చేస్తూ వెళ్తారు. కనుక వెళ్లేందుకేమో అందరూ తయారుగానే ఉన్నారు. ఇది మంచిదే. కానీ సులభంగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారా? నేరుగా వెళ్తారా లేక వయా అనగా మధ్యలో ఆగి వెళ్తారా ? ధర్మరాజ పురమనే కస్టమ్స్ ఆఫీసు ద్వారా తప్పకుండా పోవాల్సిందే. ఒకవేళ ఇంకా ఏమైనా పనికిరానివి మిగిలి ఉంటే కస్టమ్స్‌లో ఆగాల్సి వస్తుంది. కనుక వెళ్లేటప్పుడు ఏదీ మిగలకుండా ఉండే ఏర్పాట్లు కూడా చేసుకోవాలి. కస్టమ్స్ కొరకు అన్నీ స్పష్టంగా, స్వచ్ఛంగా ఉన్నాయా అని చూసుకోండి. పాస్‌పోర్ట్ మొదలైనవన్నీ చెక్ చేసుకోండి. మీ బ్యాగ్, బ్యాగేజ్ అన్నీ చెక్ చేసుకోండి.

28-06-1977

మూడవ గుహ్య విషయమేమంటే ఇటువంటి బరువున్న ఆత్మలు ఎవరైతే విఘ్నరూపంగా లేక డిస్‌సర్వీసుకు నిమిత్తంగా అవుతారో, తండ్రికి అర్పణ చేసిన తమ తనువు, మనసు లేక ఈశ్వరీయ సేవార్థం లభించిన ధనమును తమ విఘ్నాల కారణంగా వ్యర్థం చేస్తారో అనగా సఫలత పొందలేరో అలా వ్యర్థం చేసినందుకు కూడా వారి పై బరువెక్కుతుంది. అందువలన పాపాల గుహ్యగతిని కూడా బాగా తెలుసుకోండి. అయితే ఇప్పుడేం చేయాలి? వ్యర్థం చేయకండి అంతేకాక బరువును తగ్గించుకోండి. ధర్మరాజుపురంలోకి వెళ్లేందుకు ముందు మీకు మీరే ధర్మరాజులుగా అవ్వండి. తమ పూర్తి కర్మల చిట్టాను



తెరవండి, తెరిచి చెక్ చేసుకోండి - " పాపఖాతా మరియు పుణ్యఖాతా ఎంత ఉంది, ఎంత పుణ్యఖాతాను జమ చేసుకోవాలి". విశేషంగా మీ కోసం మీరు ప్లాను తయారు చేసుకోండి. పాపఖాతాను భస్మం చేసుకోండి, పుణ్యఖాతాను పెంచుకోండి. బాప్‌దాదా పిల్లల ఖాతాలను చూసి అందరూ సంపన్నంగా అవ్వాలని భావిస్తారు. ప్రకృతి కూడా పాఠాలు చదివిస్తూ ఉంది. ఎలాగైతే ప్రకృతి, వాతావరణం లేక ఋతువులు సమయానుసారం తీవ్రగతితో పని చేస్తున్నాయో అలా ఇది బ్రాహ్మణులు జమ చేసుకునే సమయం. అందువలన సమయానుసారం తీవ్ర వేగంతో జమ చేసుకోండి.

29-03-1982

వాచాలో గానీ, కర్మలో గానీ లేక సంబంధ-సంపర్కంలో గానీ అశుద్ధత సంగమ యుగంలో పొందవలసిన శ్రేష్ఠ ప్రాప్తి నుండి వంచితులుగా చేస్తుంది. సమయం గడిచిపోతుంది. అందువలన "ఇంకా పొందవలసి ఉంది" అనే లిస్టులో నిల్చోవాల్సి వస్తుంది. ప్రాప్తి స్వరూపుల లిస్టులో ఉండరు. సర్వ ఖజానాల యజమానికి బాలకులుగా ఉండి అప్రాప్తి చేసుకునే వారి లిస్టులో ఉండడం బాగుంటుందా? అందువలన ప్రాప్తి చేసుకోవడంలో లగ్నమైపోండి, శుభ చింతకులుగా అవ్వండి. ఏ విధమైన వికారాలకు వశమై మీ అతి తెలివితేటలను చూపించకండి. ఈ అతితెలివి ఇప్పుడు మిమ్ములను అల్పకాలం కొరకు సంతోషపరుస్తుంది. మీ జతలో ఉన్నవారు కూడా మీ తెలివితేటలను మహిమ చేస్తూ ఉంటారు. కానీ కర్మల గతిని కూడా స్మృతిలో ఉంచుకోండి. అతితెలివి తలక్రిందులుగా వ్రేలాడదీస్తుంది. ఇప్పుడు అల్పకాలం కొరకు పని నడిపించేందుకు తెలివి చూపిస్తారు. తర్వాత ఇలా చేసినందుకు అరవాల్సి వస్తుంది. కొంతమంది ఎటువంటి తెలివితేటలు చూపిస్తారంటే బాప్‌దాదా, దాదీ,

టీటీలను కూడా నడిపిస్తారు. అటువంటి వారికి అన్ని పద్ధతులు వస్తాయి. అల్పకాలిక వ్యతిరేక ప్రాప్తి కొరకు ఒప్పిస్తారు, నడిపిస్తారు కానీ పొందుకున్నదేమిటి, పోగొట్టుకున్నదేమిటి? 2 -3 సంవత్సరాలు పేరు ప్రఖ్యాతులు కూడా పొందుతారు. కానీ అనేక జన్మలు శ్రేష్ఠ పదవి నుండి మీ పేరును తొలగించుకున్నారు. కావున ఇది పొందుకున్నట్లా లేక పోగొట్టుకున్నట్లా? అంతేకాక ఇంకా ఏమి చతురత చేస్తారో వినిపించమంటారా? అటువంటి సమయంలో “ఇప్పుడు ప్రత్యక్ష ఫలము పొందండి, భవిష్యత్తు కొరకు తర్వాత చూద్దాము” అని జ్ఞాన పాయింట్లు కూడా ఉపయోగిస్తారు. కానీ ప్రత్యక్ష ఫలమైన అతీంద్రియ సుఖం సదా ఉంటుంది. అల్పకాలం ఉండేది కాదు. ప్రత్యక్ష ఫలాన్ని తినేందుకు ఎంత ఛాలెంజి చేసినా అల్పకాలిక పేరు ప్రతిష్ఠలు మరియు సంతోషంతో పాటు మధ్యలో అసంతుష్టత అనే ముళ్లను కూడా తప్పక తింటూ ఉంటారు. మానసిక ప్రసన్నతను లేక సంతుష్టతను అనుభవం చేయలేరు. అందువలన ఇటువంటి క్రింద పడిపోయే కళలోని ఆటలు ఆడకండి. బాప్‌దాదాకు అటువంటి ఆత్మల పై జాలి కలుగుతుంది. ఏం అవ్వాలని వచ్చారు, ఎలా తయారవుతున్నారు? సదా నేను ఏ కర్మ చేస్తున్నానో అది ప్రభువుకు ఇష్టంగా ఉందా అని చెక్ చేసుకుంటూ లక్ష్యాన్ని సాధించండి. తండ్రి మిమ్ములను ఇష్టపడ్డారు కనుక ప్రతీ కర్మ తండ్రికి ఇష్టంగా లేక ప్రభువుకు ఇష్టంగా ఉండే విధంగా చేయడం పిల్లల కర్తవ్యం. తండ్రి పిల్లల మెడలో ఏ గుణాల మాలను ధరింపజేస్తారో, ఆ మాలనే ధరించండి. రాళ్ల మాలను ధరించకండి, రత్నాల మాలను ధరించండి.

**18-04-1982**

చాలామంది పిల్లలు చాలా అతితెలివైనవారిగా ఉంటారు. వారు పాత ప్రపంచంలో కూడా గౌరవాన్ని పొందాలనుకుంటారు, బ్రాహ్మణ



లోకంలో కూడా శ్రేష్ఠంగా అవ్వాలని అనుకుంటారు. బాప్‌దాదా చెప్తున్నారు - లౌకిక మర్యాదలు భలే పాటించండి, దానిని వద్దనరు కానీ మీ బ్రాహ్మణ ధర్మాన్ని, కర్మను వదిలి లోకమర్యాదలను పాటించడం తప్పవుతుంది. ఇంకా ఏం తెలివి చూపిస్తారు? ఎవరికేం తెలుసు అని అనుకుంటారు. తండ్రి ఏమో నేను సర్వజ్ఞుడను కాను అని చెప్తూనే ఉంటారు, నిమిత్త ఆత్మలకు కూడా ఏం తెలుసు? ఇలా జరుగుతూనే ఉంటుంది అని అలాగే నడుస్తూ మధువనానికి కూడా వచ్చేస్తారు. సేవాకేంద్రాలలో కూడా తప్పులను దాచిపెడ్తూ సేవలో పేరు ప్రఖ్యాతులు కూడా సంపాదించుకుంటారు. కొంచెం సహయోగమిచ్చి దాని ఆధారంతో చాలా మంచి సేవాధారులమని టైటిల్ కూడా కొంటారు. కానీ జన్మ-జన్మలకు లభించే శ్రేష్ఠమైన టైటిల్ - సర్వగుణ సంపన్నులు, 16 కళా సంపూర్ణులు, సంపూర్ణ నిర్వికారులు,.......... ఈ అవినాశి టైటిల్స్‌ను పోగొట్టుకుంటారు. కావున వారు సహయోగమివ్వలేదు కానీ లోపల ఒకటి, బయట ఇంకొకటిగా ఉంటూ ఈ మోసం ద్వారా భారాన్ని తల పైకి ఎత్తుకుంటారు. సహయోగీ ఆత్మకు బదులు భారాన్ని తల పైకి ఎత్తుకునేవారిగా అవుతారు. ఎంత తెలివితేటలతో స్వయాన్ని నడిపించినా అది నడిపించడం కాదు, బాధతో అరవడం అవుతుంది. ఈ సేవాకేంద్రాలు ఎవరో నిమిత్త ఆత్మలుండే స్థానమని భావించకండి. ఆత్మలనైతే మోసం చేయగలరు, అలాగే నడిపించగలరు కానీ పరమాత్ముని ముందు ఒకటికి లక్ష రెట్ల లెక్క ప్రతీ ఆత్మ కర్మ ఖాతాలో జమ అవుతూనే ఉంటుంది. ఆ ఖాతాను ఎవ్వరూ నడిపించలేరు. అందువలన బాప్‌దాదాకు ఇటువంటి అతితెలివి పిల్లల పై కూడా జాలి కలుగుతుంది. అయినా ఒక్కసారి బాబా అని అన్నారంటే బాబా కూడా పిల్లల కళ్యాణము కొరకు సదా శిక్షణనిస్తూనే ఉంటారు. కనుక ఇటువంటి అతితెలివి గల పిల్లలుగా అవ్వకండి. సదా బ్రాహ్మణ లోకపు

మర్యాదల పై గౌరవముంచండి. బాప్‌దాదా అయితే కర్మలకు వాటి ఫలానికి రెండిటికి అతీతంగా ఉంటారు. ఈ సమయంలో బ్రహ్మాబాబా కూడా ఇదే స్థితిలో ఉన్నారు. మళ్లీ లెక్కాచారాల ఖాతాలోకి రావాల్సిందే. కానీ ఈ సమయంలో తండ్రి సమానంగా ఉన్నారు. కనుక ఎవరు ఏం చేసినా, ఏ విధంగా చేసినా వారి కోసమే చేస్తారు. తండ్రి అయితే దాత కదా. స్వయం వారే చేస్తూ, వారే ఫలాన్ని పొందుతూ ఉంటే ఏం చేయాలి. బాప్‌దాదా వతనంలో పిల్లల వెరైటీ ఆటను చూసి నవ్వుతూ ఉంటారు.

09-01-1983

ఎప్పుడూ మీరు అప్‌సెట్ కారాదు. ఎవరైనా ఏదైనా అన్నారంటే వారినే నేరుగా మీరు ఏ భావంతో ఇలా అన్నారు అని అడగండి. ఒకవేళ వారు స్పష్టం చేయకపోతే నిమిత్తంగా ఉన్నవారిని ఇందులో నా తప్పేం ఉంది అని అడగండి. ఒకవేళ నిమిత్తంగా ఉన్నవారు మీ తప్పేమీ లేదు అని అన్నారంటే ఇక మీరు నిశ్చింతగా ఉండండి. బ్రాహ్మణ ఆత్మల ద్వారా లెక్కాచారాలన్నీ ఇక్కడే చుక్తా అయిపోవాలనే విషయాన్ని మీరు అర్థం చేసుకోండి. ధర్మరాజుపురము నుండి రక్షించుకునేందుకు ఎక్కడో ఒక చోట బ్రాహ్మణులే నిమిత్తమవుతారు. కనుక ఈ బ్రాహ్మణ పరివారముతో ఇలా జరుగుతూ ఉందే అని భయపడకండి. బ్రాహ్మణుల లెక్కాచారాలు బ్రాహ్మణుల ద్వారానే చుక్తా అవ్వాలి. కనుక లెక్కాచారాలన్నీ చుక్తా అవుతున్నాయని సంతోషంగా ఉండండి. లెక్కాచారాలు చుక్తా అయ్యాయంటే ఇక మీకు ఉన్నతియే ఉన్నతి(శుభమే శుభము). చిన్న చిన్న విషయాలలో తికమకపడము, సమస్యగా కాము, సమస్యలను పరిష్కరించేవారముగా అవుతాము అని అందరూ ప్రతిజ్ఞ చేయండి.



11-04-1983

ప్రశ్న :- ధర్మరాజు పురమంటే ఏమిటి ? అది ఎప్పుడు ఎలా అనుభవమవుతుంది ? సమా:- ధర్మరాజు పురమంటూ ప్రత్యేక స్థానమేదీ లేదు. శిక్షలను అనుభవించుటనే ధర్మరాజ పురమని అంటారు. చివర్లో మీ పాపాలు స్పష్టంగా మీ ముందుకు వస్తాయి. అది మీరు పశ్చాత్తాపము పడి వైరాగ్యమును అనుభవించే ఘడియగా ఉంటుంది. ఆ సమయంలో చిన్న-చిన్న పాపాలు కూడా భూతాల వలె అనిపిస్తాయి. దీనినే యమదూతలు వచ్చారు, నల్ల-నల్లగా ఉన్నారు, తెల్ల-తెల్లగా ఉన్నారు,........ అని అంటారు. ఆ సమయంలో బ్రహ్మాబాబా కూడా అఫిషియల్ రూపంలో మీ ముందు కనిపిస్తారు. చిన్న పాపము కూడా చాలా భయంకరమైన రూపంలో కనిపిస్తుంది. ఉదాహరణానికి చిన్న మనిషి కూడా లావుగా, పొడవుగా కనిపించే దర్పణము ఒకటి ఉంటుంది కదా, అలా అంతిమ సమయంలో రక్షించండి. రక్షించండి(త్రాహి, త్రాహి) అని పశ్చాత్తాపంతో అరుస్తారు. లోలోపల చాలా కష్టమును అనుభవిస్తారు. చర్మాన్ని ఎవరో ఒలుస్తున్నట్లు మంటలు అనుభవిస్తారు. ఇదే విధంగా అన్ని పాపాలకు శిక్షలు అనుభవమవుతాయి. ఈ శిక్షలు చాలా కఠినంగా ఉంటాయి. దీనినే ధర్మరాజ పురమని అంటారు.

12-04-1984

బ్రాహ్మణ జీవితంలో ఓటమి పొందువారిని నామధారి బ్రాహ్మణులు అని అంటారు. ఇందులో నిర్లక్ష్యముగా ఉండకండి. బ్రాహ్మణ జీవితానికి పునాది - పవిత్రతా శక్తి. ఒకవేళ పునాది బలహీనంగా ఉంటే దాని పై 21 అంతస్తుల ప్రాప్తులనే బిల్డింగు ఎలా నిలబడ్తుంది? ఒకవేళ పునాది కదులుతూ ఉంటే ప్రాప్తులు సదా అనుభవం కావు

అనగా అనుభవాన్ని స్థిరంగా చేయలేరు. అంతేకాక వర్తమాన యుగము లేక జన్మలోని మహోన్నతమైన ప్రాప్తిని అనుభవం చేయలేరు. కేవలం వాటి మహిమను గానము చేసే భక్తులుగా అయిపోతారు అనగా తెలివి ఉంది కానీ స్వయం అలా తయారవ్వలేరు. ఇటువంటివారిని జ్ఞానీ భక్తులని అంటారు. బ్రాహ్మణులుగా తయారై సర్వ ప్రాప్తులు, సర్వ శక్తుల వరదానాన్ని లేక వారసత్వాన్ని అనుభవం చేయకుంటే వారినేమంటారు? వంచిత ఆత్మలని అంటారా లేక బ్రాహ్మణ ఆత్మలని అంటరా? పవిత్రతలోని భిన్న-భిన్న రూపాలను బాగా తెలుసుకోండి. స్వయం పట్ల చాలా కఠినమైన దృష్టిని ఉంచుకోండి. ఇది జరిగేదేలే అని నడిపించకండి. నిమిత్తముగా ఉన్న ఆత్మలను, తండ్రిని కూడా నడిపించేందుకు ప్రయత్నిస్తారు. ఇది జరుగుతూనే ఉంటుంది, ఇలా ఎవరు తయారయ్యారు? లేక ఇది అపవిత్రత కాదు, ఇది మహానత, ఇది సేవకు సాధనము, ఇది ప్రభావితమవ్వడం కాదు, సహయోగం తీసుకుంటున్నాము అని అంటారు. సహయోగులుగా ఉన్నారు కనుక ప్రభావితమయ్యాము అని అంటారు. తండ్రిని మర్చిపోయారంటే మాయ తుపాకి గుండు తగుల్తుంది. అప్పుడు స్వయాన్ని విడిపించుకునేందుకు నేను చేయడం లేదు, వీరు చేస్తున్నారు అని ఇతరుల పై వేస్తారు. కానీ తండ్రిని మర్చిపోతే తర్వాత ధర్మరాజు రూపంలోనే తండ్రిని కలుస్తారు. తండ్రి ద్వారా లభించే సుఖాన్ని ఎప్పుడూ పొందలేరు. అందువలన తండ్రి వద్ద దాచకండి. ఇంతేలే అని నడిపించకండి. ఇతరులను దోషులుగా చేయకండి. ఎండమావులకు ఆకర్షింపబడి మోసపోకండి. పవిత్రత అనే ఈ పునాది విషయంలో బాప్‌దాదా ధర్మరాజు ద్వారా నూరు రెట్లు, పదమా రెట్లు దండన ఇప్పిస్తారు. ఇందులో క్షమాపణ ఎప్పటికీ ఉండదు. ఈ విషయంలో దయాహృదయులుగా ఉండరు. ఎందుకంటే తండ్రితో



సంబంధాన్ని తెంచుకున్నందునే ఇతరుల ప్రభావంలోకి వచ్చారు. పరమాత్మ ప్రభావం నుండి ఆత్మల ప్రభావంలోకి రావడమనగా తండ్రిని తెలుసుకోలేదని, గుర్తించలేదని అర్థమవుతుంది. అటువంటివారి ముందు తండ్రి, తండ్రి రూపంలో ఉండరు, ధర్మరాజు రూపంలో ఉంటారు. ఎక్కడ పాపముంటుందో అక్కడ తండ్రి ఉండరు కనుక నిర్లక్ష్యముగా ఉండకండి. దీనిని చిన్న విషయంగా భావించకండి. ఇతరుల పై ప్రభావితమవ్వడం కూడా ఒక కామనయే అనగా ఇది కూడా కామవికారపు అంశమే. కామన లేకుండా ప్రభావితులుగా అవ్వలేరు. ఈ కామన కూడా కామ వికారమే. ఇది మహాశత్రువు కదా. ఇది రెండు రూపాలలో వస్తుంది. ప్రభావితమైనా చేస్తుంది లేక వ్యాకులపరుస్తుంది. మీరు కామ వికారము నరకానికి ద్వారము అని నినాదాలు చేస్తారు కదా. ఇప్పుడు ఈ ధారణను మీ జీవితంలో కూడా ధారణ చేయండి - ఏ విధమైన అల్పకాలిక కామన అయినా మృగతృష్ణ సమానంగా మోసం చేస్తుంది. కామన(కోరిక) అనగా మోసపోవడం. ఇటువంటి కఠినమైన దృష్టి ఉన్నవారు ఈ కామము అనగా కామన పై కాళి రూపాన్ని ధరించండి. స్నేహీ రూపాన్ని వదిలిపెట్టండి. పాపం చాలా మంచివారు, కొద్ది కొద్దిగానే ఉంది, సరిపోతుంది అని అనుకోకండి. వికర్మల పైన భయంకర రూపాన్ని ధారణ చేయండి. ఇతరుల పట్ల కాదు, మీ పట్ల. అప్పుడు వికర్మలు వినాశనమై ఫరిస్తాలుగా అవ్వగలరు. యోగము కుదరకుంటే స్వయాన్ని చెక్ చేసుకోండి - తప్పకుండా ఏదో దాగి ఉన్న వికర్మ తనవైపు ఆకర్షిస్తూ ఉంది. బ్రాహ్మణాత్మలకు యోగము కుదరకపోవడం - ఇలా జరుగుటకు వీల్లేదు. బ్రాహ్మణులనగా సదా ఒక్కరికి చెందినవారిగానే ఉంటారు, వారికి ఒక్కరే ఉంటారు. కనుక ఎక్కడకు వెళ్తారు? ఎవ్వరూ లేకపోతే ఇక ఎక్కడకు వెళ్తారు?

కేవలం బ్రహ్మచర్యమొక్కటే కాదు, ఇంకా కామ వికారానికి పిల్లా పాపలు కూడా ఉన్నారు. బాప్‌దాదాకు ఒక విషయంలో చాలా ఆశ్చర్యం కలుగుతుంది - బ్రాహ్మణులమని అంటారు, బ్రాహ్మణాత్మల పై వ్యర్థము లేక వికారి దృష్టి, వృత్తి వెళ్తుంది. ఇది కులాన్ని కళంకితము చేయు విషయము. అక్కయ్య, అన్నయ్య అని పిలుస్తూ ఉంటారు అయితే చేసేది ఏమిటి! లౌకిక సోదరి పైన కూడా ఒకవేళ ఎవరికైనా చెడు దృష్టి వచ్చిందంటే సంకల్పమొచ్చినా వారిని కులకళంకితులని అంటారు కదా. మరి ఇక్కడ ఏమనాలి? ఒక్క జన్మకే కాదు, జన్మ-జన్మాంతరాలకు కళంకితులుగా అవుతారు. రాజ్యభాగ్యాన్ని కాలదన్నేవారిగా అవుతారు. ఇటువంటి పదమారెట్ల వికర్మలు ఎప్పుడూ చేయకండి. ఇది సాధారణ వికర్మ కాదు, మహావికర్మ అవుతుంది. అందువలన ఆలోచించండి, అర్థం చేసుకోండి, సంభాళించుకోండి. ఈ పాపము యమదూతల వలె గట్టిగా పట్టుకుంటుంది. ఇప్పుడు భలే చాలా మజాగా ఉన్నామని భావిస్తారు. ఎవరు చూస్తున్నారు, ఎవరికి తెలుసు అని అనుకుంటారు కానీ పాపం పై పాపము పెరుగుతూ పోతుంది. తర్వాత ఇదే పాపము మిమ్మలను తినడానికి వస్తుంది. దీని ఫలితము ఎంత కఠినంగా ఉంటుందో బాప్‌దాదాకు తెలుసు. ఎలాగైతే ఎవరైనా శరీరాన్ని గిలగిలా తన్నుకుంటూ వదిలేస్తారో అలా బుద్ధి పాపాలలో విలవిలలాడుతూ అనగా పశ్చాత్తాపపడుతూ శరీరాన్ని వదిలేస్తారు. ఈ పాపాలనే యమదూతలు సదా ఎదురులో కనిపిస్తూ ఉంటారు. చివరి సమయం ఎంతో కఠినంగా ఉంటుంది. అందువలన వర్తమాన సమయంలో పొరపాటున కూడా అటువంటి పాపము చేయకండి. పాపఖాతా గురించి కేవలం సన్ముఖంలో కూర్చుని ఉన్న పిల్లలకు మాత్రమే చెప్పడం లేదు కానీ నలువైపులా ఉన్న పిల్లలను సమర్థంగా తయారు చేస్తున్నారు. కబడ్దార్, హోషియార్‌గా(జాగరూకత గలవారిగా, తెలివైనవారిగా) తయారు చేస్తున్నారు. అర్థమయ్యిందా! ఈ విషయంలో ఇంతవరకు ఇంకా చాలామంది బలహీనంగా ఉన్నారు.



**10-12-1984**

ఒకే సమయంలో చాలామందికి ఒకేసారి మృత్యువు ఎందుకు వస్తుంది, ఎలా వస్తుంది అని పిల్లలు అడుగుతున్నారు. ఇప్పుడు సంపన్నమయ్యే సమయం సమీపానికి వస్తూ ఉందని మీకు తెలుసు, తెలియడమే కాక అనుభవం కూడా చేస్తున్నారు. ఆత్మలందరూ ద్వాపర యుగము మరియు కలియుగములో చేసిన వికర్మల పాపాల ఖాతా ఏదైతే మిగిలి ఉందో, అదంతా ఇప్పుడే పూర్తిగా సమాప్తమవ్వాలి. ఎందుకంటే అందరూ ఇప్పుడు ఇంటికి వాపస్ వెళ్లాలి. ద్వాపర యుగము నుండి చేసిన కర్మలు లేక వికర్మలు రెండిటి ఫలము ఒక్క జన్మలో సమాప్తం కాకుంటే మరో జన్మలోనైనా చుక్తా లేక ప్రాప్తి రెండు రూపాలలో లెక్కాచారము కొనసాగుతూ వస్తుంది. కానీ ఇది చివరి సమయము, పాపాల లెక్కాచారం(ఖాతా) చాలా ఉంది. అందువలన ఇప్పుడు జన్మ మరియు మృత్యువులు త్వర త్వరగా సంభవిస్తున్నాయి. ఈ శిక్ష ద్వారా అనేకమంది ఆత్మల పాత ఖాతా సమాప్తమవుతూ ఉంది. అందువలన వర్తమాన సమయంలో మృత్యువు కూడా బాధాకరమే, జన్మ కూడా చాలామందికి చాలా దు:ఖంతో జరుగుతూ ఉంది. సహజమైన మృత్యువూ లేదు, సహజమైన జన్మా లేదు. కనుక బాధాకరమైన మృత్యువు మరియు దు:ఖమయమైన జన్మ - ఈ శిక్ష త్వరగా లెక్కాచారాన్ని చుక్తా చేసే సాధనంగా ఉంది. ఎలాగైతే ఈ పాత ప్రపంచంలో చీమలను, దోమలను, కీటకాలు మొదలైన వాటిని చంపేందుకు సాధనాలను తయారు చేశారో, ఆ సాధనాల ద్వారా ఒకే సమయంలో చీమలు, దోమలు లేక అనేక విధాలైన కీటాణువులు

నశించిపోతున్నాయో అలా మానవులు కూడా దోమల వలె, చీమల వలె అకాల మృత్యువుకు వశమౌతున్నారు. ఈ విషయంలో మానవులకు, చీమలకు వ్యత్యాసమే లేదు. ఈ అన్ని లెక్కాచారాలు సదాకాలానికి సమాప్తమవ్వడానికే సమయానుసారము ఈ అకాలమృత్యువులు కలిగించే తుఫాన్లు మొదలైనవి వస్తున్నాయి.

అలాగే ధర్మరాజు పురంలో కూడా చివర్లో శిక్షల పాత్ర నిర్ణయించబడి ఉంది. కానీ ఆ శిక్షలు కేవలం ఆత్మ తనకు తాను అనుభవించి లెక్కాచారాన్ని చుక్తా చేసుకుంటుంది. అయితే ఈ కర్మల లెక్కాచారం అనేక ప్రకారాలుగా ఉంటుంది. అందులో కూడా విశేషంగా మూడు విధాల లెక్కాచారాలు ఉన్నాయి. మొదటిది - ఆత్మ తనకు తానే అనుభవించే లెక్కాచారం. ఉదాహరణానికి జబ్బులు. ఆత్మ తనంతకు తానే శారీరిక రోగమును అనుభవించుట ద్వారా లెక్కాచారాన్ని చుక్తా చేసుకుంటుంది. అలాగే బుద్ధి బలహీనమవ్వడం లేక ఏదైనా ఒక భూతం ప్రవేశించడం - ఇలా రకరకాల శిక్షల ద్వారా ఆత్మ తాను చేసిన కర్మలకు స్వయం తానే లెక్కాచారాన్ని భోగిస్తుంది. రెండవది - సంబంధ-సంపర్కాల ద్వారా దు:ఖము కలుగుట. ఇది ఎలా జరుగుతుందో మీరు అర్థం చేసుకోగలరు కదా. మూడవది - ప్రకృతి ఆపదల ద్వారా లెక్కాచారం చుక్తా అవ్వడం. ఈ మూడు ప్రకారాలుగా లెక్కాచారాలు చుక్తా అవుతూ ఉన్నాయి. కనుక ధర్మరాజుపురంలో సంబంధ-సంపర్కాల ద్వారా లెక్కాచారము లేక ప్రకృతి ఆపదల ద్వారా లెక్కాచారాలు చుక్తా అవ్వవు. అది ఇక్కడ సాకార సృష్టిలోనే జరుగుతుంది. మొత్తం పాత ఖాతాలన్నీ సమాప్తమవ్వవలసిందే. అందువలన లెక్కాచారాలను సమాప్తి చేసే మిషనరీ ఇప్పుడు తీవ్ర వేగంతో నడవాల్సిందే. విశ్వంలో ఇవన్నీ జరగాల్సిందే. అర్థమయ్యిందా! ఇది కర్మల లెక్కాచారము చుక్తా అయ్యే



విధానము. ఇప్పుడు మిమ్ములను మీరు చెక్ చేసుకోండి - బ్రాహ్మణాత్మనైన నా తీవ్ర పురుషార్థము ద్వారా పాత లెక్కాచారాలన్నీ చుక్తా అయ్యాయా? లేక ఇంకా కొంత బరువు మిగిలి ఉందా? పాత ఖాతా ఇంకా కొద్దిగా మిగిలి ఉందా? లేక సమాప్తమైపోయిందా? ఇందుకు విశేషమైన గుర్తు ఏమిటో తెలుసా? శ్రేష్ఠమైన పరివర్తనలో లేక శ్రేష్ఠ కర్మలు చేయుటలో ఏవైనా మీ స్వభావ-సంస్కారాలు విఘ్నాలు కలిగిస్తున్నాయా లేక ఎంత కావాలనుకుంటున్నారో, ఎంత ఆలోచిస్తున్నారో అంత చేయలేకుండా ఉన్నారా? వద్దనుకుంటున్నా ఎందుకు జరిగిపోతూ ఉందో నాకు తెలియడం లేదు అనే సంకల్పం మనసులో నడుస్తూ ఉందా? కోరికలు శ్రేష్ఠంగా ఉన్నా, శ్రేష్ఠ కర్మలు చేయాలనే ధైర్యము, ఉత్సాహమున్నా పరవశ స్థితిని అనుభవం చేస్తున్నారు. ఇలా చేసి ఉండరాదు, చేయాలని ఆలోచన కూడా లేదు అయినా జరిగిపోయిందని అంటూ ఉంటారు. దీనిని స్వంత పాత స్వభావ సంస్కారాలకు స్వయమే పరవశమవ్వడం అని అంటారు. ఈ మూడు రకాల పరవశ స్థితులుంటాయి. కనుక కోరుకోకపోయినా జరిగిపోవడం, కావాలని అనుకున్నా అవ్వకపోవడం లేక పరవశమై సఫలతను ప్రాప్తి చేసుకోకపోవడం, ఇవన్నీ వెనుకటి పాత ఖాతా భారానికి గుర్తులు. ఈ గుర్తుల ద్వారా ఏ విధమైన భారమూ నన్ను ఎగిరేకళను అనుభవం చేయకుండా క్రిందికి తీసుకురావడం లేదు కదా? అని మిమ్ములను మీరు చెక్ చేసుకోండి. లెక్కాచారం చుక్తా అవ్వడమనగా ప్రతీ ప్రాప్తిని అనుభవం చేయుటలో ఎగిరేకళ ఉంటుంది. ఎప్పుడెప్పుడు ప్రాప్తి అవుతూ ఉంది? అప్పుడప్పుడు అవుతూ ఉంటే ఇప్పుడింకా మిగిలి ఉంది అని అర్థమవుతుంది. కనుక ఈ విధానము ద్వారా స్వయాన్ని చెక్ చేసుకోండి. దు:ఖమయ ప్రపంచంలో దు:ఖము కలిగించే ఘటనల పర్వతము తప్పక విరిగి

పడాల్సిందే. అటువంటి సమయంలో తండ్రి ఛత్రఛాయ ఒక్కటే రక్షక సాధనము. ఛత్రఛాయ అయితే ఉంది కదా.

20-01-1986

వినాశనాన్ని అంతిమ కాలమని అంటారు. ఆ సమయంలో చాలాకాలపు అవకాశమైతే సమాప్తమయ్యే ఉంటుంది. కొద్ది సమయపు అవకాశము కూడా సమాప్తమైపోతుంది. అందువలన బాప్‌దాదా చాలాకాలపు సమాప్తిని గురించిన సూచననిస్తున్నారు. తర్వాత చాలా కాలమని లెక్కపెట్టే అవకాశము సమాప్తమై కొద్ది సమయం పురుషార్థానికి, కొద్ది సమయమే ప్రాలబ్ధమని చెప్పబడుతుంది. కర్మల ఖాతాలో ఇప్పుడు చాలాకాలము సమాప్తమై కొంత సమయము లేక అల్పకాలము ప్రారంభమౌతూ ఉంది. అందువలన ఈ సంవత్సరము పరివర్తన కాలపు సంవత్సరమని అంటారు. చాలాకాలము వరకు కొద్ది సమయములోనే పరివర్తనవ్వాలి. అందువలన ఈ సంవత్సరము చేసే పురుషార్థములో చాలాకాలపు లెక్క ఖాతాను ఎంత జమ చేసుకోవాలనుకుంటే, అంత జమ చేసుకోవాలి. తర్వాత మేము నిర్లక్ష్యంగా నడుస్తూ ఉండినాము, ఈ రోజు కాకుంటే రేపు తప్పకుండా మారిపోతాము అని ఫిర్యాదు చేయకండి. అందువలన కర్మల గతి తెలిసినవారిగా అవ్వండి. జ్ఞాన స్వరూపులుగా అయ్యి తీవ్ర వేగముతో ముందుకు వెళ్లండి. అలాగని 2000 సంవత్సరమని లెక్కిస్తూ ఉండకండి. పురుషార్థము చేసే లెక్క వేరు, సృష్టి పరివర్తనయ్యే లెక్క వేరు. ఇప్పుడింకా 15 సంవత్సరాలుంది,18 సంవత్సరాలుంది, 1999 సంవత్సరంలో జరుగుతుంది, 88లో జరుగుతుంది............ అని అనుకుంటూ ఉండకండి. లెక్కను అర్థం చేసుకోండి. మీ పురుషార్థము మరియు ప్రాలబ్ధాల లెక్కను తెలుసుకొని ఆ వేగముతో ముందుకు వెళ్లండి.



లేకుంటే చాలాకాలపు పాత సంస్కారాలు అలాగే ఉండిపోతే ఈ చాలాకాలపు లెక్క ధర్మరాజ పురి ఖాతాలో జమ అయిపోతుంది. కొద్దిమందికైతే చాలాకాలము వ్యర్థము, అయ్యథార్థ కర్మ-వికర్మల ఖాతా ఇప్పుడు కూడా ఉంది. బాప్‌దాదాకు తెలుసు కానీ బయటకు చెప్పరు. కొద్దిగా తెర వేశారు కానీ వ్యర్థ ఖాతా మరియు అయ్యథార్థ ఖాతా ఇప్పుడు కూడా చాలా ఉంది. కనుక ఈ సంవత్సరము అదనంగా సువర్ణావకాశం ఇవ్వబడిన సంవత్సరం. ఎలాగైతే పురుషోత్తమ యుగముందో, అదే విధంగా ఇది పురుషార్థము చేసి పరివర్తనయ్యే బంగారు అవకాశం గల సంవత్సరము. కనుక విశేషంగా ధైర్యము మరియు సహాయము లభించే విశేష వరదాన సంవత్సరాన్ని సాధారణ 50 సంవత్సరాల సమానంగా పోగొట్టుకోకండి. ఇంతవరకు తండ్రి స్నేహ సాగరంగా అయ్యి సర్వ సంబంధాల స్నేహములో నిర్లక్ష్యాన్ని, సాధారణ పురుషార్థాన్ని చూస్తున్నా, వింటున్నా చూడకుండా, వినకుండా పిల్లలకు స్నేహమిచ్చి అదనపు సహాయంతో అదనంగా మార్కులిచ్చి ముందుకు తీసుకెళ్తున్నారు. లిఫ్ట్ ఇస్తున్నారు. కానీ ఇప్పుడు సమయము పరివర్తనవుతూ ఉంది. అందువలన ఇప్పుడు కర్మల గతిని బాగా అర్థం చేసుకొని సమయము నుండి లాభాన్ని తీసుకోండి. వినిపించాను కదా - 18వ అధ్యాయం ప్రారంభమైపోయింది. 18వ అధ్యాయము యొక్క విశేషత - ఇప్పుడు స్మృతి స్వరూపులుగా అవ్వండి. ఇప్పుడే స్మృతి, ఇప్పుడే విస్మృతి ఉండరాదు. స్మృతి స్వరూపమనగా చాలాకాలపు స్మృతి స్వతహాగా, సహజంగా ఉండాలి. ఇప్పుడు యుద్ధము చేసే సంస్కారము, శ్రమ పడే సంస్కారము, మనసులో తికమకపడే సంస్కారము - వీటన్నిటిని సమాప్తం చేయండి. లేకుంటే ఇవే చాలాకాలపు సంస్కారాలుగా అయ్యి అంతమతిని బట్టి భవిష్య గతిని ప్రాప్తి చేయించేందుకు నిమిత్తంగా అయిపోతాయి. ఇప్పుడు

చాలాకాలము పురుషార్థము చేసే సమయం సమాప్తమవుతూ ఉందని, చాలాకాలపు బలహీనతల లెక్క ప్రారంభమవుతూ ఉందని వినిపించాను కదా. అర్థమయ్యిందా? అందువలన ఇది విశేషంగా పరివర్తనా సమయము. ఇప్పుడు వరదాతగా ఉన్నారు. తర్వాత లెక్కల ఖాతా తీసుకునేవారిగా అయిపోతారు. ఇప్పుడు కేవలం స్నేహ సంబంధాల లెక్క ఉంది. కనుక ఏం చెయ్యాలి? స్మృతి స్వరూపులుగా అవ్వండి. స్మృతి స్వరూపము స్వతహాగా నిర్మోహులుగా చేసేస్తుంది. ఇప్పుడైతే మోహాల లిస్టు చాలా పెద్దదైపోయింది. ఒకటి స్వంత ప్రవృత్తి, ఒకటి దైవీ పరివార ప్రవృత్తి, సేవలో ప్రవృత్తి, హద్దు ప్రాప్తుల ప్రవృత్తి - వీటన్నిటి నుండి నిర్మోహులుగా అనగా న్యారాగా(అతీతంగా) అయ్యి ప్యారాగా(ప్రియంగా) అవ్వండి. నాది అనగా మోహము. దీనితో నిర్మోహులుగా అవ్వండి. అప్పుడు చాలాకాలపు పురుషార్థముతో చాలాకాలపు ప్రాలబ్ధ ప్రాప్తికి అధికారులుగా అవుతారు. చాలాకాలము అనగా ఆది నుండి అంత్యము వరకు ప్రాలబ్ధ ఫలము. మీకు ఒక్కొక్క ప్రవృత్తిని గురించిన రహస్యము చాలా బాగా తెలుసు. బాగా ఉపన్యసించగలరు కూడా. కానీ నివృత్తులుగా అవ్వడం అనగా నిర్మోహులుగా అగుట. అర్థమయ్యిందా? పాయింట్లయితే మీ వద్ద బాప్‌దాదా కంటే ఎక్కువగా ఉన్నాయి. కనుక పాయింట్లు ఏమి వినిపించాలి? పాయింట్లు ఉన్నాయి. కనుక ఇప్పుడు పాయింటుగా(బిందువుగా) అవ్వండి.

**01-03-1986**

అందరూ సేవాధారులే. కొంతమంది తమ నిమిత్త స్థానాలలో ఉంటూ సేవ చేసే అవకాశాన్ని తీసుకుంటూ వారు కూడా సేవా స్టేజి పై ఉన్నారు. సేవ లేకుండా తమ సమయాన్ని వ్యర్థంగా పోగొట్టుకోరాదు. సేవకు కూడా ఖాతా జమ అవుతుంది. సత్యమైన హృదయంతో సేవ చేయువారు తమ ఖాతాలో చాలా బాగా జమ చేసుకుంటున్నారు. బాప్‌దాదా వద్ద ప్రతి పుత్రుని ఖాతా ఆది నుండి అంత్యము వరకు ఉంది. ఇది ఆటోమేటిక్‌గా అందులో జమ అవుతూ ఉంటుంది. ఒక్కొక్కరి అక్కౌంటు పెట్టవలసి ఉండదు. లెక్కపెట్టే వారి వద్ద చాలా ఫైళ్లు ఉంటాయి. తండ్రి వద్ద స్థూలమైన ఫైలు ఏదీ లేదు. ఒక సెకండులో ఆది నుండి ఇప్పటివరకు ప్రతి ఒక్కరి లెక్కను చూపే రిజిస్టరు ఎమర్జ్ అవుతుంది. స్వతహాగా జమ అవుతూ ఉంటుంది. మమ్ములను ఎవ్వరూ చూడడం లేదని, అర్థం చేసుకోవడం లేదని ఎప్పుడూ భావించకండి. బాప్‌దాదా వద్ద ఎవరు, ఎలా ఉన్నారో, ఎంత సేవ చేస్తున్నారో, ఏ స్థితిలో చేస్తున్నారో అంతా జమ అవుతుంది. ఫైలు లేదు కానీ ఫైనల్ అవుతుంది.



**02-11-1987**

బాప్‌దాదా పిల్లలందరినీ తమ సమానంగా తయారవ్వాలనే శుభ భావనలతో ఎగిరించాలనుకుంటున్నారు. నిమిత్తంగా అయిన సేవాధారులు తండ్రి సమానంగా తయారవ్వాల్సిందే. ఎందుకంటే ఇలాంటి, అలాంటి వారిని వెంట తీసుకెళ్లనే తీసుకెళ్లరు. తండ్రికి కూడా గౌరవముంది కదా. తండ్రి సంపన్నంగా ఉండి, పిల్లలు అవిటివారిగా, కుంటివారిగా ఉంటే శోభించదు. అవిటివారు, కుంటివారు ఊరేగింపులో ఉంటారు, జతలో ఉండరు. అందువలన శివుని వివాహ ఊరేగింపులో సదా అవిటివారిని, కుంటివారిని చూపించారు. ఎందుకనగా కొంతమంది బలహీన ఆత్మలు ధర్మరాజు పురములోకి వెళ్లి అర్హులుగా అవుతారు.

**14-12-1987**

ఈ వరదానీ సమయానికి గల విశేషత - సర్వ ప్రాప్తులు. ఈ

సమయంలో వరదాత, విధాతగా ఉన్న కారణంగా తండ్రి ఇతర సంబంధాలన్నీ నిభాయిస్తున్నారు. కావున తండ్రి దయాహృదయులుగా ఉన్నారు. ఒకటికి పదమాలు(కోటానుకోట్ల) ఇచ్చే విధి ఈ సమయంలోనిదే. చివర్లో లెక్కాచారాలను చుక్తా చేసే సహయోగులతో పని తీసుకుంటారు. సహయోగులెవరో మీకు తెలుసు కదా? తర్వాత ఒకటికి పదమారెట్ల లెక్క సమాప్తమైపోతుంది. ఇప్పుడు దయాహృదయులుగా ఉన్నారు. తర్వాత లెక్కాచారాల ఖాతా ప్రారంభమవుతుంది. ఈ సమయంలో అయితే క్షమిస్తారు కూడా. కఠినమైన(పెద్ద) తప్పులను కూడా క్షమించుటే కాక సహాయకారిగా అయ్యి ముందుకు ఎగిరిస్తారు. కేవలం మనస్ఫూర్తిగా అనుభవం చేయడమే (పశ్చాత్తాప పడడమే) క్షమింపబడుట. ఎలాగైతే ప్రపంచములోని వారు క్షమాపణ తీసుకుంటారో, ఇక్కడ ఆ విధంగా క్షమాపణ తీసుకోవడం ఉండదు. తప్పును తప్పుగా హృదయపూర్వకంగా అనుభవం చేసుకోవడమే క్షమాపణ తీసుకోవడం. కావున హృదయపూర్వకంగా అనుభవం చేయాలి. ఎవరో చెప్పడం ద్వారా లేదా ఆ సమయాన్ని దాటి వేయాలనే లక్ష్యంతో అడిగే క్షమాపణ అంగీకరించబడదు. చాలామంది పిల్లలు చతురులుగా కూడా ఉంటారు. వాతావరణాన్ని చూస్తారు. ఇప్పుడు తప్పు ఒప్పుకో, క్షమాపణ తీసుకో తర్వాత చూస్తాము అని అంటారు. కానీ తండ్రి జ్ఞానసాగరులు, వారికి అన్నీ తెలుసు అయినా నవ్వుతూ వదిలేస్తారు. కానీ క్షమాపణ లభించదు. విధి లేకుండా సిద్ధి లభించదు కదా. ఒక్క అడుగు వేయడం విధి, కోటానుకోట్ల అడుగుల సిద్ధి లభిస్తుంది కానీ ఆ ఒక్క అడుగు వేసే విధి యథార్థంగా ఉండాలి కదా. కనుక ఈ సమయంలో కూడా వరదానం తీసుకోకుంటే ఇంకెప్పుడు తీసుకుంటారు? సమయం సమాప్తమైనదంటే సమయానుసారము దీని విశేషతలన్నీ



కూడా సమాప్తమైపోతాయి. అందువలన ఏది చేయాలంటే అది, ఏమి తీసుకోవాలో అది, ఏది చెప్పాలంటే అది ఇప్పుడే వరదాన రూపంలో తండ్రి సహాయం లభించే ఈ సమయంలోనే తీసుకోండి, తయారు చేసుకోండి. తర్వాత ఈ డైమండ్ ఛాన్స్ లభించదు.

**14-12-1987**

సమయానికి గల విశేషతల లాభమును ఎంతవరకు ప్రాప్తి చేసుకున్నారు? ఎందుకంటే సమయం యొక్క మహత్వాన్ని తెలుసుకోవడం అనగా మహోన్నతంగా తయారవ్వడం. స్వయాన్ని తెలుసుకోవడం, తండ్రిని తెలుసుకోవడం ఎంత మహోన్నత మయ్యిందో అలా సమయాన్ని తెలుసుకోవడం కూడా చాలా అవసరం. ఇప్పుడు ఏమి చేయాలో అర్థమయ్యిందా? ఫలితాన్ని బాప్‌దాదా చెప్పే ముందే మీ రిజల్టు మీ అంతకు మీరే చూసుకోండి. ఎందుకంటే బాప్‌దాదా రిజల్ట్ అనౌన్స్ చేస్తే(ప్రకటిస్తే) అది విని, ఇప్పుడు అనౌన్స్‌మెంట్ అయిపోయింది కదా, ఇక చేసేదేముంది? ఎలా ఉన్నానో అలాగే చాలు అని అనుకుంటారు. అందువలన బాప్‌దాదా మళ్ళీ మళ్ళీ ఇది చెక్ చేసుకోండి అని చెప్తున్నారు. అనగా బాప్‌దాదా పరోక్షంగా ఫలితాన్ని వినిపిస్తున్నారు. ఎందుకంటే రిజల్టు వినిపిస్తానని ఇంతకుముందే చెప్పాను, అంతేకాక సమయం కూడా ఇచ్చాను. ఒకసారి 6 నెలలు, ఒకసారి సంవత్సరం ఇచ్చాను. చాలామంది 6 మాసాలు పూర్తి అయ్యాయి కానీ బాబా ఏమీ చెప్పలేదే అని కూడా అనుకుంటారు. ఎందుకు చెప్పలేదో తెలిపించాను కదా! ఇప్పుడింకా కొద్ది సమయం బాబా దయాహృదయులుగా ఉండే సమయము, వరదానాలిచ్చే సమయము. ఇంకా చిత్రగుప్తుడు గుప్తముగా ఉన్నాడు. తర్వాత ప్రత్యక్షమవుతాడు. అందువలన తండ్రికి మళ్ళీ దయ వస్తుంది - పిల్లలు కదా, పోనీలే మరో సంవత్సరం ఇద్దామని అనుకుంటున్నారు. తండ్రి

కావాలనుకుంటే చేయలేనిదేముంది? అందరివీ ఒక్కొక్క విషయాన్ని అనౌన్స్ చేయగలరు. చాలామంది బాబాను భోలానాథునిగా భావిస్తారు కదా. అందువలన చాలామంది పిల్లలు ఇప్పుడు కూడా తండ్రిని భోలాగా(అమాయకులుగా) చేస్తూ ఉంటారు. భోలానాథుడే కానీ మహాకాలుడు కూడా. ఇంకా ఆ రూపాన్ని పిల్లలకు చూపించడం లేదు. చూపిస్తే ఎదురుగా నిల్చోలేరు. అందువలన బాబాకు అన్నీ తెలిసినా తండ్రి భోలానాథునిగా అవుతున్నారు. ఏమీ తెలియనివారిగా అవుతున్నారు. అయితే ఎందుకలా అవుతున్నారు? పిల్లలను సంపూర్ణంగా తయారుచేసేందుకు. బాబా పిల్లల దృశ్యాలన్నీ చూసి నవ్వుకుంటూ ఉంటారు. పిల్లలు ఏ ఏ ఆటలు ఆడుతున్నారో అన్నీ చూస్తూ ఉంటారు. అందువలన బ్రాహ్మణ జీవితములోని విశేషతలన్నీ స్వయంలో ఉన్నాయా? అని చెక్ చేసుకోండి. స్వయాన్ని సంపన్నంగా చేసుకోండి.

**30-03-1990**

మీ పై మీరు దయ చూపించుకోవాలి, ఇతరుల పై కూడా దయ చూపాలి. భక్తిమార్గంలో కూడా సత్యమైన భక్తులుగా ఉంటారు లేక మీరే సత్యమైన భక్తులుగా అయ్యారు. ఆత్మలో రికార్డు నిండి ఉంది కదా. కనుక సత్యమైన భక్తులు సదా దయాహృదయులుగా ఉంటారు. అందువలన వారు పాప కర్మలతో భయపడ్తారు. కనుక జ్ఞాన మార్గంలో కూడా ఎవరైతే యథార్థమైన దయా హృదయులుగా ఉంటారో, వారిలో మూడు విషయాలను తొలగించుకునే శక్తి ఉంటుంది. ఎవరిలో అయితే దయ ఉండదో, వారు అర్థం చేసుకొని తెలుసుకొని కూడా ఆ మూడు విషయాలకు పరవశమైపోతారు. ఆ మూడు విషయాలు - 1. నిర్లక్ష్యం 2. ఈర్ష్య 3. ఘృణ(అసహ్యం). ఏ బలహీనతకైనా, లోపానికైనా 90 శాతం కారణం ఈ మూడు విషయాలే  ఉంటున్నాయి. కనుక ఎవరైతే దయాహృదయులుగా



ఉంటారో, వారు తండ్రికి సాథీ అయిన ధర్మరాజు శిక్షల నుండి తప్పించుకొను శుభమైన కోరికనుంచుకుంటారు. ఎలాగైతే భక్తులు భయం వలన నిర్లక్ష్యంగా ఉండరో......... బ్రాహ్మణాత్మలు తండ్రికి ప్రియమైనవారిగా ఉన్న కారణంగా ధర్మరాజపురము ద్వారా వెళ్లరాదు(శిక్షలను అనుభవించరాదు) అనే మధురమైన భయం వలన నిర్లక్ష్యంగా అవ్వడం లేదు. తండ్రి ప్రేమ దాని నుండి (శిక్షల నుండి లేక ధర్మరాజ పురము నుండి) దూరం చేయిస్తుంది. మీ హృదయపూర్వకమైన దయ నిర్లక్ష్యాన్ని సమాప్తం చేసేస్తుంది. స్వయం పట్ల దయా భావన కలిగిందంటే ఎలాంటి వృత్తి, ఎలాంటి స్మృతి ఉంటుందో, అటువంటి వృత్తి, స్మృతి ద్వారా సర్వ బ్రాహ్మణ సృష్టి పట్ల స్వతహాగానే దయాహృదయులుగా అవుతారు. ఇదే యథార్థమైన జ్ఞానయుక్త దయ. జ్ఞానము లేని దయ అప్పుడప్పుడు నష్టము కూడా కలిగిస్తుంది. కానీ జ్ఞానయుక్తమైన దయ ఎప్పుడూ ఏ ఆత్మ పట్ల ఈర్ష్య లేక ఘృణా భావాన్ని హృదయములో ఉత్పన్నము కానివ్వదు.

**21-11-1992**

సమయం వచ్చినప్పుడు పరివర్తన అవ్వగలము. ఆ చదువుకునే సమయం సమాప్తమై పరీక్షల సమయంలో చదువుకునేందుకు అవకాశం లభించదు. ఒకవేళ ఎవరైనా విద్యార్థి పరీక్షా సమయంలో ఒక ప్రశ్నకు సమాధానం రానప్పుడు పుస్తకం చదివి జవాబు వ్రాస్తానని భావిస్తే అది రైటా, తప్పా?  అలాగే ఆ సమయంలో మీరు స్వయాన్ని మార్చుకోలేరు. ఎవరు ఎలా ఉన్నారో అలాంటి ప్రాలబ్ధమే పొందుతారు. కానీ ఇప్పుడింకా ఛాన్స్(అవకాశం) ఉంది. ఇంకా “టూ లేట్” బోర్డు పెట్టలేదు. “లేట్” బోర్డు పెట్టబడింది. లేట్ అయినారు కానీ టూ లేట్ అవ్వలేదు. అందువలన ఇంకా మార్జిన్(అవకాశం) ఉంది. సరియైన పురుషార్థం చేస్తే కొంతమంది విద్యార్థులు 3 నెలలలోనే పాస్ విత్

ఆనర్‌గా(గౌరవపూర్వకంగా ఉత్తీర్ణులుగా) అయిపోతారు. కానీ సమయం సమాప్తమైపోయిన తర్వాత ఏమీ చేయలేరు. తండ్రి దయ చూపించాలనుకున్నా చూపించలేరు. పోనీ వీరు మంచివారు, వీరికి మార్కులు ఇచ్చేద్దామనుకున్నా - ఈ తండ్రి చేయగలరా? కావున ఇప్పటి నుండే చెక్ చేసుకొని ఛేంజ్(పరివర్తన) చేసుకోండి.

**18-11-1993**

చాలా తెలివిగా వకాలత్ చేస్తారు(వాదిస్తారు). కనుక ఇష్టపడి వదిలేయండి. రాజా పిల్లలుగా అవ్వండి. తండ్రికి పిల్లలంటే స్నేహముంది. అందువలన చూస్తున్నా, వింటున్నా చిరునవ్వుతో ఉంటారు. ఇప్పుడు ఇంకా ధర్మరాజుకు పని చెప్పడం లేదు.

**31-12-1993**

బాప్‌దాదాకు పిల్లలంటే స్నేహము, ప్రేమ ఉన్నందున పేర్లు చెప్పడం లేదు. ఎవరెవరు ఏమేమి చేశారో తెలుసు కదా! ఈ రోజుల్లో టీ.వి ఒక ఫ్యాషన్ అయిపోయింది. బాప్‌దాదా వద్ద కూడా టీ.వి ఉంది. గత సంవత్సరం ఏ పని అయితే ఇచ్చానో ఆ పనిని ఎవరు ఎంతవరకు చేశారో బాప్‌దాదాకు తెలుసు. సగం కులం వారిగా ఎంతమంది ఉన్నారో, పూర్తి కులం వారిగా ఎంతమంది ఉన్నారో వారి పేర్లు వినిపించమంటారా?

**25-11-1995**

మంచిది. టీచర్లందరూ సంతోషంగా ఉన్నారా? చూడండి. మురళి కొత్తవారికైతే గుహ్యమైనది. కానీ బాప్‌దాదా డైమండ్ జూబ్లీలో అన్నిటి నుండి ముక్తులుగా తప్పకుండా చేయించాలి. ముక్తులుగా అవ్వకపోతే తండ్రి ధర్మరాజుగా అవుతారు. ఇప్పుడు ఇంకా ప్రేమగా



చెప్తున్నారు. కానీ తర్వాత ధర్మరాజును తీసుకోవలసి వస్తుంది కదా. కానీ ఎందుకు తీసుకోవాలి? తండ్రి రూపంలో ఉండగానే అందరూ ముక్తులుగా ఎందుకు అవ్వరాదు? పాత - పాతవన్నీ ఆలోచిస్తున్నారు - బాప్‌దాదా కొంచెం అలా చేస్తే అంతా సరిపోతుంది కదా. కానీ తండ్రి అలా కోరుకోరు. తండ్రికి ధర్మరాజును తోడుగా తీసుకోవడం ఇష్టం లేదు. వారు చేయలేనిదేముంది? ఒక సెకండులో ఎవరికైనా లోలోపలే శిక్షలు విధించగలరు. ఆ సెకండు శిక్ష చాలా చాలా తీవ్రంగా ఉంటుంది. కానీ బాప్‌దాదా అలా కోరడం లేదు. తండ్రి రూపము చాలా ప్రియమైనది. ధర్మరాజు సాథీగా అయ్యారంటే కొంచెం కూడా వినరు. కనుక బాప్‌దాదా డైమండ్ జూబిలీ సంవత్సరంలో అందరినీ అన్ని విషయాల నుండి ముక్తులుగా చేయాల్సిందే.

**23-02-1997**

ఇప్పుడు ఇంకా కొంత సమయముంది, ఇంతలో వినాశనమవ్వదు అని అనుకోకండి. వినాశనము అకస్మాత్తుగా అవుతుంది. తయారుగా ఉన్నారా? అని అడిగి రాదు. అన్నీ అకస్మాత్తుగా జరుగుతాయి. మీరు కూడా బ్రాహ్మణులుగా ఎలా అయ్యారు? అకస్మాత్తుగానే సందేశం లభించింది. ప్రదర్శినీ చూశారు, సంబంధ-సంపర్కములోకి వచ్చారు, పరివర్తన అయిపోయారు. ఈ తేదీన బ్రాహ్మణులుగా అవుతామని అనుకున్నారా? అకస్మాత్తుగా అయిపోయారు కదా. కావున పరివర్తన కూడా అకస్మాత్తుగా జరిగిపోతుంది. మాయ మొదట మిమ్ములను ఇంకా నిర్లక్ష్యంగా చేసేస్తుంది. మేము 2000 సంవత్సరంలో జరుగుతుందని అనుకున్నాము. అది కూడా పూర్తి అయిపోయింది ఇప్పుడు కొంచెం విశ్రాంతి తీసుకుందామని అనుకోకండి. మొదట మాయ తన గారడిని వ్యాపింపజేస్తుంది. సోమరిగా, నిర్లక్ష్యంగా చేసేస్తుంది. ఏ

విషయములోనైనా సేవలో గానీ, యోగములో గానీ, ధారణలో గానీ, సంబంధ - సంపర్కములో గానీ ఇది నడుస్తూనే ఉంటుంది,.... ఇది జరుగుతూనే ఉంటుంది,.... ఇలా మాయ మొదట సోమర్లుగా చేసేందుకు ప్రయత్నిస్తుంది. తర్వాత మళ్లీ అకస్మాత్తుగా వినాశనం అయిపోతుంది. తర్వాత బాప్‌దాదా ఈ విషయం చెప్పనే లేదు, ఇలా కూడా జరుగుతుందా? అని అనకండి. అందుకే ముందే వినిపిస్తున్నాను - ఎప్పుడూ ఏ విషయంలోనూ సోమరిగా అవ్వకండి. 4 సబ్జక్టులలో అలర్ట్‌గా(హెచ్చరికగా) ఉండండి. ఇప్పుడు కూడా ఏమి జరిగినా అలర్ట్‌గా ఉండండి. ఆ సమయంలో బాప్‌దాదా ఇప్పుడు రండి, తోడు నిభాయించండి, ఇప్పుడు కొంచెం శక్తినివ్వండి అని అడగరాదు. ఆ సమయంలో ఇవ్వబడదు(ఇవ్వరు). ఇప్పుడు ఎంత శక్తి కావాలంటే అంత, ఎలా కావాలో, అలా జమ చేసుకోండి. అందరికీ పూర్తిగా ఓపన్ అనుమతి ఉంది. భండారము ఓపన్ చేయబడి ఉంది(తెరచి ఉంది). ఎంత శక్తి కావాలో తీసుకోండి. పరీక్షా సమయంలో టీచరు గానీ, ప్రిన్సిపాల్ గానీ ఎవ్వరూ సహాయం చేయరు.

**14-12-1997**

సమయం ఎంత సమీపంగా వస్తూ ఉంటుందో, అంతంత కొత్త కొత్త విషయాలు, సంస్కారాలు, లెక్కాచారాల నల్లని మేఘాలు వస్తాయని బాప్‌దాదాకు తెలుసు. ఇక్కడే అన్నీ చుక్తా అవ్వాలి. చాలామంది పిల్లలు రోజురోజుకు ఇలాంటి విషయాలు ఎందుకు పెరిగిపోతున్నాయి అని అడుగుతారు. ఏ పిల్లలైతే ధర్మరాజ పురాన్ని దాటే అవసరం ఉండదో వారు సంగమ యుగంలో అంతిమ సమయంలో స్వభావ-సంస్కారాల లెక్కాచారాలన్నీ ఇక్కడే సమాప్తం చేసుకోవాలి. వారు ధర్మరాజ పురములోకి వెళ్లే అవసరం ఉండదు.



మీ వద్దకు యమ దూతలు రారు. ఈ విషయాలే యమదూతలు. అవన్నీ ఇక్కడే సమాప్తమైపోవాలి. అందువలన జబ్బు బయటకు వస్తుంది. ఇది సమాప్తమవుతున్నందుకు గుర్తు. సమయం సమీపానికి వచ్చినట్లు కనిపించనే లేదు, వ్యర్థ సంకల్పాలు ఇంకా పెరిగిపోతున్నాయి అని భావించకండి. కానీ ఇవి సమాప్తమవ్వడానికే వస్తున్నాయి. రావడం వాటి పని, ఎగిరేకళ ద్వారా, సకాశ్ ద్వారా పరివర్తన చేయడం మీ పని, భయపడకండి. చాలామంది పిల్లల విశేషత ఏమంటే పైకి(బయటకు) భయం కనిపించదు కానీ లోపల మనసు భయపడ్తూ ఉంటుంది. బయటకు ఏమీ లేదు, ఏమీ లేదు, ఇలా జరుగుతూనే ఉంటుంది అని అంటారు. కానీ లోపల దాని సెగ తగులుతూ ఉంటుంది. అందువలన బాప్‌దాదా ముందే వినిపిస్తున్నారు - భయపడే విషయాలు వస్తాయి కానీ మీరు భయపడకండి. మీ అస్త్ర-శస్త్రాలను వదిలేయకండి. ఎవరైతే భయపడ్తారో, వారి చేతిలో ఏ వస్తువు ఉన్నా అది క్రింద పడిపోతుంది. అలాగే మనసులో కూడా భయపడినప్పుడు శస్త్రాలు, శక్తులు ఏవైతే ఉన్నాయో, అవి క్రింద పడిపోతాయి అనగా గుప్తమైపోతాయి. అందువలన ముందే తెలుసు కనుక భయపడకండి. త్రికాలదర్శులుగా అవ్వండి. నిర్భయులుగా అవ్వండి. బ్రాహ్మణులు పరస్పరములో, సంబంధాలలో నిర్భయులుగా అవ్వకండి, మాయతో నిర్భయులుగా అవ్వండి. సంబంధంలో అయితే స్నేహము, నిరహంకారము ఉండాలి. ఎవరు ఎలా ఉన్నా మీరు హృదయపూర్వక స్నేహమివ్వండి, శుభ భావనలనివ్వండి, దయ చూపండి. నిరహంకారులై వారిని ముందుంచి ముందుకు తీసుకెళ్లండి. 'కారణం' అనే నెగటివ్‌ను 'సమాధానము' అనే పాజిటివ్‌లోకి మార్చుకోండి. ఇది కారణం, కారణం, కారణం,...... అని అనకండి. కారణం లేక సమస్యను సమాధానమనే పాజిటివ్‌గా చేసుకోండి.

31-12-1999

బాప్‌దాదా ఇప్పటి నుండే స్పష్టంగా వినిపిస్తున్నారు - " అటెన్షన్ ప్లీజ్ ". ప్రతి బ్రాహ్మణ బిడ్డను తండ్రి బంధనముక్తగా, జీవన్ముక్తగా చేసే తీరాలి. ఏ విధానము ద్వారానైనా తప్పకుండా చేసే తీరాలి. ఆ విధానమేమిటో తెలుసు కదా? ఇంతమాత్రము తెలివి ఉంది కదా(చతురులే కదా). కనుక మీరే తయారవ్వాల్సి వస్తుంది. కోరుకున్నా, కోరుకోకపోయినా తప్పకుండా తయారవ్వాల్సిందే. మరి ఇప్పుడేం చేస్తారు?

31-12-1999

ఇది ఈ సంవత్సరం చివరి రోజు కదా. బాప్‌దాదా మెజారిటీ అని అంటున్నారు. అందరూ అని అనడం లేదు. మెజారిటీ అని అంటున్నారు. కనుక ఎక్కువ మందిలో మరో విషయం ఏది చూశారు? ఎందుకనగా కారణాన్ని నివారణ చేసినప్పుడే నవ నిర్మాణం జరుగుతుంది. కనుక రెండవ కారణం - భిన్న భిన్న రూపాలలో నిర్లక్ష్యాన్ని, సోమరితనాన్ని(అల్‌బేలాపన్‌ను) చూశారు. కొంతమందిలో సోమరితనాన్ని చాలా రాయల్ రూపములో చూశారు. ఇందుకు కారణం ఒకే మాట - "అన్నీ నడుస్తాయి" అని అంటారు. ఎందుకంటే సాకార రూపంలో అయితే ప్రతీ ఒక్కరి ప్రతి కర్మను ఎవ్వరూ చూడలేరు. సాకార బ్రహ్మా కూడా సాకారంలో ఉన్నప్పుడు చూడలేకపోయారు. కానీ ఇప్పుడు అవ్యక్త రూపంలో చూడాలనుకుంటే ఎవ్వరి ఏ కర్మనైనా ఎప్పుడైనా చూడగలరు. పరమాత్మకు వేల, లక్షల కళ్ళు, లక్షల చెవులున్నాయని మహిమ చేస్తారు కదా. అది ఇప్పటి విషయమే. ఇప్పుడు నిరాకారుడు మరియు అవ్యక్త బ్రహ్మా ఇరువురూ జత జతలో చూడగలరు. ఎవరు ఎంత దాచినా చూడగలరు. దాచడంలో కూడా



చాలా రాయల్‌గా దాచిపెడ్తున్నారు, సాధారణంగా కాదు. సోమరితనము లేక నిర్లక్ష్యము (అల్‌బేలాపన్) - ఒకటేమో స్థూల రూపంలో ఉంది, మరొకటి సూక్ష్మ రూపంలో ఉంది. రెండిటిలో శబ్దమేమో ఒక్కటే ఉంటుంది - "అన్నీ నడుస్తాయి, అన్నీ చూశాము, ఏమవుతుంది? ఏమీ అవ్వదు". ఇప్పుడైతే ఇలాగే నడిపిస్తాను, తర్వాత చూద్దాములే ఇవన్నీ సోమరితనపు సంకల్పాలు. కావాలంటే బాప్‌దాదా అందరికీ వినిపించగలరు కూడా. కానీ కొద్దిగా మా గౌరవాన్ని, మర్యాదను కాపాడండి అని మీరంటారు కదా! అందువలన బాప్‌దాదా కూడా మీ గౌరవ మర్యాదను కాపాడుతున్నారు. కానీ ఈ నిర్లక్ష్యము పురుషార్థాన్ని తీవ్రముగా జరగనీయదు. పాస్ విత్ ఆనర్ అనగా గౌరవపూర్వకంగా పాస్(ఉత్తీర్ణులుగా) అవ్వనివ్వదు. అన్నీ నడుస్తాయిలే అని స్వయం అనుకుంటున్నారు కదా. అలాగే రిజల్టులో కూడా అలాగే నడిచి వెళ్తారు, ఎగురలేరు. కనుక బాప్‌దాదా ఏ రెండు విషయాలు చూచారో విన్నారా? పరివర్తనవ్వడంలో ప్రతి ఒక్కరిలో ఏదో ఒక రూపంలో, వేరు వేరు రూపాలలో "అల్‌బేలాపన్" ఉంది. కనుక పిల్లలు ఏమవుతుందో చూద్దాములే అని అంటూ ఉన్నప్పుడు బాప్‌దాదా నవ్వుకుంటూ ఉంటారు. బాప్‌దాదా కూడా ఏమవుతుందో చూసుకోండి అని అంటారు. ఈ రోజు ఈ విషయం ఎందుకు వినిపిస్తున్నారు? ఎందుకంటే మీరు కావాలనుకున్నా, వద్దనుకున్నా బలవంతంగానైనా మీరు తయారవ్వాల్సిందే. మీరు తయారవ్వవలసే వస్తుంది. కనుక ఈ రోజు కొంచెం కఠినంగా వినిపించాను.

04-11-2001

ఇప్పుడు అందరూ హద్దు విషయాల నుండి ఉన్నతంగా(అతీతంగా) అయిపోండి. హద్దు విషయాలలో, హద్దు

సంస్కారాలలో సమయాన్ని పోగొట్టుకోకండి. బాప్‌దాదా ఈ రోజు కూడా పిల్లలందరికీ ఇక్కడ కూర్చున్న వారికైనా, సెంటర్లలో కూర్చున్న వారికైనా, దేశంలో ఉన్నవారికైనా, విదేశాలలో ఉన్నవారికైనా దయాహృదయ భావనతో సూచిస్తున్నారు. బాప్‌దాదా ప్రతీ పుత్రుని హద్దు విషయాలు, హద్దు స్వభావ - సంస్కారాలు, తుంటరితనపు లేక చతురతా సంస్కారాలు, సోమరితనము లేక నిర్లక్ష్య సంస్కారాలను చాలా సమయం నుండి చూస్తున్నారు (గమనిస్తున్నారు). చాలామంది పిల్లలు "అందరూ అలాగే నడుస్తున్నారు, ఎవరు చూస్తున్నారు?" "ఎవరికి తెలుసు?" అని అనుకుంటున్నారు. కానీ ఇంతవరకు బాప్‌దాదా దయా హృదయులుగా ఉన్నారు అందువలన చూస్తున్నా, వింటున్నా దయ చూపిస్తున్నారు. కానీ బాప్‌దాదా అడుగుతున్నారు - "ఇలా దయా హృదయులుగా ఎంతవరకు ఉండాలి? ఇంకా ఎంతవరకు? ఇంకా సమయం కావాలా? అని అడుగుతున్నారు. తండ్రిని సమయం కూడా అడుగుతూ ఉంది.

ఇంకా ఎంతవరకు? అని అడుగుతూ ఉంది. ప్రకృతి కూడా అడుగుతూ ఉంది. మీరు జవాబు చెప్పండి. జవాబు ఇవ్వండి. ఇప్పుడైతే ఇంకా తండ్రి రూపమే నడుస్తూ ఉంది. శిక్షకుడు, సద్గురువు రూపాలైతే ఉండనే ఉన్నాయి. కానీ ధర్మరాజు పాత్ర నడిస్తే ఏం చేస్తారు? బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు - "ధర్మరాజు పాత్రలో కూడా వాహ్! పిల్లలూ వాహ్! అనే శబ్దము చెవులలో మారుమ్రోగాలి. తర్వాత తండ్రికి ఇలా ఫిర్యాదు చేయకండి - బాబా, మీరు మాకు చెప్పలేదు, చెప్పి ఉంటే మేము తయారై పోయేవారము కదా? " అందువలన ఇప్పుడు హద్దులోని చిన్న-చిన్న విషయాలలో, స్వభావాలలో, సంస్కారాలలో సమయాన్ని పోగొట్టుకోకండి. నడుస్తున్నాము, నడుస్తాము అని కాదు.



కనుక మనసులో ఈ దృఢ సంకల్పమనే దీపాన్ని వెలిగించండి. హద్దు నుండి బేహద్ దృష్టి, వృత్తిని తప్పకుండా తయారు చేసుకునే తీరాలి. అందువలన బాప్‌దాదా చెపున్నారు - తయారు చేయాల్సి వస్తుంది. ఈ రోజు "తయారు చేయాల్సి వస్తుంది" అని చెప్తున్నారు. తర్వాత ఏమంటారు - "టూ లేట్" అని అంటారు. సమయాన్ని చూడండి, సేవను చూడండి. సేవ వృద్ధి చెందుతూ ఉంది. సమయం వేగంగా పరుగెడ్తూ ఉంది. కానీ స్వయం హద్దులో ఉన్నారా? లేక బేహద్‌లో ఉన్నారా? హద్దు విషయాల వెనుక మీరు పరుగెత్తకండి. అప్పుడు బేహద్ వృత్తి, స్వమాన స్థితి మీ వెనుక పరుగెడ్తాయి.

## 15-11-2003

బ్రాహ్మణులంటేనే పవిత్ర ఆత్మలు. ఒకవేళ ఏదైనా అపవిత్ర కార్యము జరిగితే అది చాలా పెద్ద పాపము. ఈ పాపానికి శిక్ష చాలా కఠినంగా ఉంటుంది. ఇది జరిగేదేలే అని భావించకండి. కొద్దో గొప్పో జరుగుతూనే ఉంటుంది అని అనుకోకండి. ఇది 'ఫస్ట్ సబ్జక్టు'. ఇందులో నవీనతే "పవిత్రత." బ్రహ్మాబాబా తిట్లు తిన్నాడంటే పవిత్రత కారణంగానే. "జరిగిపోయింది కదా" అని భావించకండి. అలా వదలదు. ఇందులో సోమరిగా, నిర్లక్ష్యంగా ఉండకండి. ఏ బ్రాహ్మణాత్మ అయినా సమర్పణ అయిన వారైనా, సేవాధారులైనా, ప్రవృత్తిలో ఉండేవారైనా ఈ విషయంలో ధర్మరాజు కూడా వదలడు. బ్రహ్మాబాబా కూడా ధర్మరాజుకు తోడుగా ఉంటారు. అందువలన కుమారులు, కుమారీలు ఎక్కడ ఉంటున్నా - మధువనంలో ఉంటున్నా, సేవాకేంద్రాలలో ఉంటున్నా, సంకల్పములో వచ్చినా తగిలే దెబ్బ చాలా పెద్దది. మనసును పవిత్రంగా ఉంచుకోండి. తనువును పవిత్రంగా ఉంచుకోండి (పవిత్ర మన్ రఖో, పవిత్ర తన్ రఖో.........) అనే పాట ఉంది కదా. కనుక మనసు పవిత్రంగా

ఉంటే జీవితము పవిత్రంగా ఉంటుంది. ఇందులో తేలికగా ఉండకండి అనగా దీనిని తేలికగా తీసుకోకండి. కొంచెమే కదా జరిగింది! ఏముందిలే అని అనుకోకండి. అది కొంచెము కాదు, చాలా ఎక్కువ. బాప్‌దాదా అఫీషియల్‌గా సూచిస్తున్నారు. ఇందులో ఎవ్వరూ తప్పించుకోలేరు. ఎవరైనా సరే ఈ విషయంలో లెక్కాచారాన్ని చాలా ఆక్యురేట్‌గా తీస్తారు. అందువలన సావధాన్! అటెన్షన్! ధ్యాస పెట్టి అందరూ విన్నారా? రెండు చెవులు బాగా తెరిచి వినండి. వృత్తిలో కూడా టచ్ అవ్వరాదు(స్పర్శించరాదు), దృష్టిలో కూడా టచ్ అవ్వరాదు. సంకల్పములోనే లేకపోతే వృత్తి, దృష్టిది ఏముంది? ఎందుకనగా సంపన్నమయ్యే సమయం సమీపానికి వస్తోంది, ఇది సంపూర్ణ పవిత్రంగా అయ్యే సమయం. ఇందులో ఈ విషయం పూర్తి తెల్ల కాగితము పై నల్లని మచ్చ వంటిది.

16-11-2006

ఇప్పుడేం చేయాలో ఆ హోమ్‌వర్క్ ఇచ్చేశాము. స్వయాన్ని తెలుసుకోండి, స్వయాన్నే చూసుకోండి, ఇతరులను కాదు. స్వచ్ఛమైన బంగారుగా అవ్వండి. ఎందుకనగా ఎవరైతే మేరా బాబా(బాబా నా వాడు) అని అన్నారో, వారే తోడుగా వస్తారని బాప్‌దాదాకు తెలుసు. ఊరేగింపులో రారు. బాప్‌దాదాతో శ్రీమతము అనే చేయి పట్టుకొని జతలో నడుస్తారు. అప్పుడు మళ్లీ బ్రహ్మాబాబాతో కలిసి మొదట రాజ్యంలోకి వస్తారు. మొదట కొత్త ఇంటిలో మజా ఉంటుంది కదా. ఒక మాసం తర్వాత అయినా ఒక మాసం పాతది అని అంటారు. కొత్త ఇల్లు, కొత్త ప్రపంచం, కొత్త నడవడిక, కొత్త ఆచార వ్యవహారాలు ఉంటాయి. బ్రహ్మాబాబాతో పాటు రాజ్యంలోకి వస్తారు. బ్రహ్మాబాబా పై మాకు చాలా ప్రేమ ఉందని అందరూ అంటారు కదా. కావున ప్రేమకు గుర్తు ఏమిటి? జతలో ఉండాలి. జతలో నడుస్తారు, జతలో వస్తారు. ఇదే ప్రేమకు గుర్తు. ఇష్టమేనా? తోడుగా ఉండడం, తోడుగా నడవడం,



తోడుగా రావడం ఇష్టమేనా? ఇష్టమేనా? అయితే ఏ వస్తువు ఇష్టమవుతుందో దానిని వదిలేయరు. కావున తండ్రికి ప్రతీ పుత్రుని పట్ల ఇలాంటి ప్రేమే ఉంది. బాబా తోడుగా వెళ్లాలి. వెనుక వెనుకగా కాదు. ఒకవేళ ఏదైనా కర్మల ఖాతా ఉండిపోయిందంటే ధర్మరాజు శిక్షల కోసం ఆగవలసి ఉంటుంది. చేతిలో చేయి ఉండదు. వెనుక వెనుకనే వస్తారు. ఎందులో మజా ఉంది? తోడుగా వెళ్లడంలోనే కదా! కావున పక్కా వాగ్దానం ఉంది కదా! పక్కా ప్రతిజ్ఞ ఏముంది? తోడుగా వెళ్లాలనా? వెనుక  వెనుక రావాలనా? చూడండి. చేతులైతే చాలా బాగా ఎత్తుతారు. చేతులను చూసి బాప్‌దాదా సంతోషిస్తారు. కానీ శ్రీమతం అనే చేయి ఎత్తండి. శివబాబాకైతే చేయి ఉండదు. బ్రహ్మాబాబా ఆత్మకు కూడా చేయి ఉండదు. మీకు కూడా ఈ స్థూలమైన చేయి ఉండదు. శ్రీమతం అనే చేయి పట్టుకొని తోడుగా నడవాలి. వస్తారు కదా! తల ఊపండి. అచ్ఛా. చేయి ఊపుతున్నారు. బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు - ఒక్క పుత్రుడు కూడా వెనుక ఉండిపోరాదు. అందరూ తోడుతోడుగా నడవాలని కోరుకుంటారు. దీని కోసం ఎవర్‌రెడీగా ఉండవలసి వస్తుంది.

16-11-2006

దాదీలతో - అందరూ ఒకరికొకరు తోడుగా ఉంటూ నడుస్తున్నారు కదా. అందుకు బాప్‌దాదా సంతోషంగా ఉన్నారు. ప్రతి ఒక్కరు తమ విశేషత అనే వేలును(సహయోగము) ఇస్తున్నారు. (దాదీజీతో) అందరికీ ఆదిరత్నాలను చూసి సంతోషం కలుగుతుంది కదా. ఆది నుండి సేవలో తమ ఎముకలను సైతం అర్పించారు. ఎముకలు అరిగేలా సేవ చేశారు. చాలా బాగుంది. చూడండి, ఏమి జరిగినా ఒక విషయం ఏమంటే - బెడ్ మీద ఉన్నా, ఎక్కడ ఉన్నా తండ్రిని ఎప్పుడూ మర్చిపోలేదు. మీ హృదయంలో తండ్రి ఇమిడిపోయి ఉన్నారు. అలాగే ఉన్నారు కదా. ఎంత బాగా నవ్వుతూ ఉన్నారో చూడండి.

ఆయువైతే పెద్దది. ధర్మరాజపురి నుండి టాటా చెప్పి వెళ్ళాలి. శిక్షలు అనుభవించరాదు. ధర్మరాజు కూడా తల వంచవలసి వస్తుంది అనగా స్వాగతం చేయవలసి వస్తుంది కదా. టాటా చెప్పవలసి వస్తుంది. అందువలన ఇక్కడ బాబా స్మృతిలో కొంచెం లెక్కాచారాన్ని పూర్తి చేసుకుంటున్నారు. ఇంకేమీ కష్టం లేదు. భలే జబ్బుగా ఉన్నా దు:ఖం ఏ మాత్రమూ లేదు.

15-10-2007

నలువైపుల నుండి వచ్చిన ఉత్తరాలు, సందేశాలు, ఈ-మెయిల్ అన్నీ బాప్‌దాదా వద్దకు చేరుకున్నాయి. స్వయం రాలేకపోయినా, అందరూ తమ ప్రేమ గుర్తులను ఉత్తరాల ద్వారా, ఈ-మెయిల్ ద్వారా పంపించారు. ఒక్కొక్కరు ప్రేమతో పంపిన ఉత్తరాలు, కానుకలు, సందేశాలను బాప్‌దాదా స్వీకరించారు మరియు ప్రతి ఒక్కరిని బాప్‌దాదా తమ నయనాలలో ఎమర్జ్ చేసి ప్రేమకు బదులు ప్రియస్మృతులను ఇస్తున్నారు. మంచిది. ఈ పరమాత్మ ప్రేమ పురుషార్థంలో చాలా సహయోగమును ఇస్తుంది. కనుక ప్రతీ పుత్రుడు ప్రియమైనవారే. ప్రియంగా ఉంటారు, అంతేకాక ప్రేమ ఊయలలో ఊగుతూ బాప్‌దాదాతో పాటు తమ ఇంటికి వెళ్తారు. ఆ సమయం కూడా వచ్చేస్తుంది. ఎవరైతే తోడుగా వస్తారో, అందరూ తోడుగా వచ్చేవారే కదా? వెనుక వెనుక రావద్దు. మజా రాదు. చేతిలో చేయి వేసి తోడు తోడుగా ఉంటే వెళ్తే మజాగా ఉంటుంది. చేయి అంటే శ్రీమతము. శ్రీమతం బుద్ధిలో ఉంటుంది. ఆత్మ పరమాత్మ జతలో ఉంటుంది. ఇంటికి వెళ్తారు. అందరూ అలా వెళ్లేవారే కదా? ఉండిపోరాదు. ఇప్పుడు కూడా తోడుగా ఉన్నారు. ఏ మాలలో ఉన్నా తండ్రి తోడుగా ఉన్నారు. తోడుగా ఉంటారు, తోడుగా నడుస్తారు మరియు బ్రహ్మబాబాతో పాటు రాజ్యము చేస్తారు. పక్కా ప్రతిజ్ఞ చేశారు కదా! మధ్యలో నిల్చిపోరాదు. ఏవైనా కస్టమ్ వస్తువులు ఉంటే



ఆగిపోతారు. రావణుని వస్తువులు కదా! అవి కస్టమ్ వస్తువులు అనగా ఏదైనా రావణ సంస్కారం, స్వభావం ఉంటే అది ధర్మరాజపురి కస్టమ్‌లో చిక్కుకునేలా చేస్తుంది. కొంతమంది తండ్రి జతలో వెళ్లిపోతారు. కొంతమంది కస్టమ్‌లో ఆగిపోవలసి వస్తుంది. అదేమైనా బాగుంటుందా? బాగుండదు కదా! తండ్రికి కూడా మంచిగా అనిపించదు. తోడుగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు కనుక సదా తోడుగా ఉండాలి. ప్రతీ సమయం తండ్రి మరియు మీరు(బాప్ ఔర్ ఆప్). ఎంతో మజా వస్తుంది. " తండ్రి మరియు మీరు" మజాగా ఉంది కదా.

05-03-2008

ఈ ఒక్క మాసము అటువంటి నేచురల్ నేచర్‌ను(సహజ స్వభావమును) తయారు చేసుకోండి. ఎందుకంటే సహజ స్వభావము త్వరగా మారిపోదు. కనుక దీనిని న్యాచురల్ నేచర్‌గా చేసుకోండి(బాప్ ఔర్ ఆప్). చెప్పాను కదా, సదా మీ ముఖము ద్వారా బాబా గుణాలు కనిపించాలి. మీ నడవడిక ద్వారా తండ్రి శ్రీమతము కనిపించాలి. సదా చిరునవ్వుతో ఉన్న ముఖము కనిపించాలి. సదా సంతుష్టంగా ఉండి ఇతరులను కూడా సంతుష్టపరచే నడవడిక ఉండాలి. ప్రతీ కర్మలో కర్మ మరియు యోగముల బ్యాలన్స్ ఉండాలి. చాలామంది పిల్లలు బాప్‌దాదాకు చాలా మంచి విషయాలను వినిపిస్తారు. ఏమంటారో తెలపమంటారా? బాబా, ఇది నా స్వభావము, మీరు అర్థం చేసుకోండి. ఇంకేమీ లేదు, నా స్వభావమే అంత అని అంటారు. అందుకు బాప్‌దాదా ఏమనాలి? నా స్వభావమే అంత, నా మాట తీరే అంత అని చాలామంది అంటారు. నాకు కోపమేమీ లేదు, కేవలం గట్టిగా మాట్లాడాను, నా మాట కొంచెం పెద్దగా ఉంటుంది, కోపం చేశానా ఏమిటి? కొంచెం బిగ్గరగా మాట్లాడాను అని అంటారు. ఎంత మధురాతి మధురంగా మాట్లాడ్తారో చూడండి. అందుకు

బాప్‌దాదా అంటున్నారు - మీరు దేనినైతే నా స్వభావము అని అంటున్నారో దానిని నాది అనడమే తప్పు. నా స్వభావమంటే ఇది రావణుని స్వభావమా లేక మీ స్వభావమా? మీది అనాది కాలము, ఆది కాలము, పూజ్య కాలములోని స్వభావము. ఇది మీ అసలైన స్వభావము (ఒరిజనల్ నేచర్). రావణుని వస్తువును నాది, నాది అంటున్నారు కదా. అందుకే పోవడం లేదు. పరాయి వస్తువును నాదిగా భావించి ఉంచుకున్నారు కదా. ఏదైనా పరాయి వస్తువును మీ వద్ద జాగ్రత్తగా ఉంచుకుంటే, దాచి ఉంచుకుంటే మంచిదని అంటారా? లేదు కదా. అయితే రావణ స్వభావమును, పరాయి స్వభావమును 'నాది' అని ఎందుకు అంటారు? చాలా నశాతో - నా దోషం లేదు, నా స్వభావమే అంత అని అంటారు. బాప్‌దాదాకు నచ్చచెప్పడానికి ప్రయత్నిస్తారు. ఇప్పుడు దీనికి సమాప్తి సమారోహం చేద్దామా? చేద్దామా? చేద్దామా? చూడండి. మనస్ఫూర్తిగా చెప్పండి. మనస్సుతో చేయండి. ఎక్కడ మనసు ఉంటుందో అక్కడ అన్నీ అయిపోతాయి. మనస్ఫూర్తిగా ఇది నా నేచర్ కాదని అంగీకరించండి. ఇది ఇతరుల వస్తువు, దానిని ఉంచుకోరాదు. మీరైతే మరజీవాగా అయిపోయారు కదా. మీది బ్రాహ్మణ స్వభావమా? లేక పాత స్వభావమా? అయితే బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారో అర్థమయ్యిందా? భలే మనోరంజనం జరుపుకోండి. డ్యాన్స్ చేయండి, ఆటలు ఆడండి కానీ........ కానీ ఉంది. అన్నీ చేస్తున్నా సమానంగా అవ్వాల్సిందే. సమానంగా అవ్వకుండా జతలో ఎలా వెళ్తారు? కస్టమ్స్‌లో (ధర్మరాజ పురిలో) ఆగవలసి వస్తుంది. జతలో వెళ్లలేరు. ఒక్క మాసము అటెన్షన్ ఉంచుతారా? ఒక్క మాసము అటెన్షన్ ఇచ్చినట్లయితే నేచురల్ అయిపోతుంది. నెలలో ఒక్కరోజు కూడా వదలరాదు. అందరూ కలిసి ఒకరికోసం మరొకరు శుభ భావన, శుభ కామనల చేతిని చాచండి. ఎలాగైతే ఎవరైనా క్రింద పడిపోయారంటే వారికి చేతినిచ్చి ప్రేమగా పైకి లేపుతారు కదా. అలాగే శుభ భావన, శుభ కామనల చేతితో



ఒకరికొకరు సహయోగం ఇచ్చుకొని ముందుకు సాగుతూ ఉండండి. సరేనా! కేవలం మీరు తక్కువగా చెక్ చేసుకుంటున్నారు. చేసిన తర్వాత చెక్ చేసుకుంటున్నారు. అయిపోయింది కదా! అని అనుకుంటారు. ఆలోచించిన తర్వాత చేయండి. ముందు చేసి తర్వాత ఆలోచించడం కాదు.

## 15-11-2008

బాప్‌దాదా చూశారు - పిల్లలందరూ పురుషార్థులే. కానీ తీవ్ర పురుషార్థము చేసేందుకు బదులు మధ్య-మధ్యలో నిర్లక్ష్యం ఢీలాగా చేసేస్తుంది. తర్వాత బాప్‌దాదాకు చాలా మధురాతి మధురమైన మాటలు వినిపిస్తారు. ఏమంటారు? ఏమంటారో మిమ్ములను మీరు అడగండి, అయిపోతుంది, అవ్వాల్సిందే, సమాయనికి చేరుకుంటాములే అని అంటారు. కావున ఈ నిర్లక్ష్యం ఏం చేస్తుంది? బాబాతో ఏమని వాగ్ధానం చేశారు? బాబా, మేము మీ జతలో ఉన్నాము, మీ జతలో వస్తాము, చేతిలో చేయి వేసి వస్తాము అని వాగ్ధానం చేశారు. అయితే సమానంగా అవ్వకుండా జతలో ఎలా వెళ్తారు? ఒక విషయంలో బాప్‌దాదాకు విశేషంగా సంతోషం కలుగుతుంది. ఏ విషయంలో ? ఏ పిల్లలైతే నడుస్తూ ఉన్నారో, లేక ఎగురుతూ ఉన్నారో ఇరువురూ తండ్రి ప్రేమలో మంచి మార్కులు తీసుకుంటున్నారు. సంపూర్ణంగా అవ్వడం, సంపన్నంగా అవ్వడం వేరే విషయం. కానీ బాబా పై ప్రేమ ఉంది. ప్రేమలో మంచి మార్కులు ఉన్నాయి. ఇప్పుడు సమానంగా అవ్వడంలో మార్కులు తీసుకోవాలి. ఏవైతే తండ్రి మాటలో అవే పిల్లల మాటలుగా ఉండాలి. ఏ కర్మలైతే తండ్రి చేశారో, అవే పిల్లల కర్మలుగా ఉండాలి. సమానంగా తయారయ్యేందుకు కేవలం ఒక్క శబ్ధాన్ని ఆచరణలోకి తీసుకు రండి. చాలా సహజం. ఆ ఒక్క శబ్ధం - 'బాప్‌దాదా చేయించేవారు'. 'చేయించేవారు' అనే ఒక్క శబ్ధం ద్వారా ఆత్మాభిమానులుగా అవ్వడం కూడా సహజమౌతుంది. ఆత్మనైన నేను

కూడా ఈ కర్మేంద్రియాల ద్వారా చేయించేవాడిని. అంతేకాక ప్రతీ అడుగులో, ప్రతీ కార్యంలో చేయించేవారు తండ్రి, నేను నిమిత్తంగా ఉన్నాను. ఎందుకనగా విఘ్నాలు రెండు శబ్ధాల వలన వస్తాయి. ఒకటి 'నేను', రెండవది 'నాది'. చేయించేవారు అనే శబ్ధం ద్వారా నేను - నాది సమాప్తమైపోతాయి. నేను నిమిత్తంగా ఉన్నాను. నిమిత్తంగా తయారుచేయువారు చేయిస్తూ ఉన్నారు. నాది అనేది ఏమీ లేదు. కనుక విన్నారా? బాప్‌దాదా ఏమి కోరుతున్నారు? ఒకటి సత్యమైన హృదయం, స్వచ్ఛమైన హృదయపూర్వక స్నేహం. భోళానాథుడైన తండ్రి సత్యమైన హృదయము పై చాలా సులభంగా రాజీ అయిపోతారు. భోలానాథుడు రాజీ అయిపోతే ధర్మరాజు కాజీ(జడ్జ్) కనులు కూడా ఎత్తలేడు. ధర్మరాజుకు కూడా బై బై చెప్పి వెళ్లిపోతారు. ధర్మరాజు కూడా బాప్ సమానంగా ఉన్న పిల్లలను చూసి నమస్తే చెప్తాడు. తల వంచుతాడు. మీరు అటువంటి తండ్రికి ప్రియమైనవారు. కానీ కేవలం స్నేహంలో ఏమీ లీకేజ్ లేదు కదా! అని చెక్ చేసుకోండి. మీ దేహ భావము వలన లేక ఇతరులలోని ఏదైనా విశేషత వలన లీకేజ్ సమాప్తం. అనుభవీ మూర్తులుగా అవ్వండి.

**25-10-2009**

చేస్తాము కాదు, చేయాల్సిందే. గుర్తుంచుకోండి. ఎవరి చార్టు వారు ఉంచుకోవాలి. బాప్‌దాదా ముందే వినిపించారు - ప్రతిరోజు రాత్రి బాప్‌దాదాకు తమ మొత్తం దినచర్య చార్టు వినిపించిన తర్వాత మీ బుద్ధిని ఖాళీ చేసుకొని నిద్రించుట వలన మీకు మంచి నిద్ర కూడా వస్తుంది. అంతేకాక రోజూ మీ నడవడికలను, స్థితి-గతులను బాబాకు చెప్పడం వలన మరుసటిరోజు మన విషయము బాబాకు చెప్పామని గుర్తుంటుంది. ఈ స్మృతి సహయోగమిస్తుంది. ధర్మరాజ పురికి వెళ్లాల్సిన అవసరముండదు. సమాచారం ఇచ్చేశారు కదా. అంతేకాక పరివర్తన చేసుకున్నారంటే ధర్మరాజపురికి వెళ్లకుండా



రక్షింపబడతారు. ఇప్పుడు తర్వాత సంవత్సరం ఏం జరుగుతుందో ఎవరు చూశారు. కానీ ఇప్పుడు ఇదే లక్ష్యం పెట్టుకోండి, సంవత్సరాన్ని వదిలేయండి. కనీసం తక్కువలో తక్కువ సమయంలో స్వయాన్ని పరివర్తన చేసుకోండి. బాబా ఆశను పూర్తి చేయాలి. ముఖము ఎలా కనిపించాలి? నడవడిక ఎలా ఉండాలి? బాబా కోరిన ప్రకారం అతిత్వరలో ఆచరణలోకి తీసుకొచ్చి చూపించండి. బాప్‌దాదా అయితే ప్రతీ పుత్రునిలో నిశ్చయం మరియు ధైర్యాన్ని, ఉమంగ-ఉత్సాహాలను ఇప్పుడిప్పుడే చూస్తున్నారు. కానీ వెళ్తూ, వెళ్తూ తక్కువ చేసుకోకండి, పెంచుకుంటూ వెళ్లండి. బాప్‌దాదా ఇచ్చిన దృఢసంకల్పం అనే తాళంచెవిని సదా స్థిరంగా ఉంచుకోకండి, చేయాల్సిందే. ఇప్పుడిప్పుడే చేస్తాములే అని కాదు. అలా చెప్పే సమయం ఇప్పుడు వెళ్లిపోయింది. అయిపోతుంది, అవ్వాల్సిందే. అయిపోతుంది అని కాదు, అవ్వాల్సిందే. బాప్‌దాదా ఇచ్చిన 'డబల్ పురుషార్థీ' టైటిల్‌ను సదా గుర్తుంచుకోండి.

**31-03-2010**

బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. ఒకరికొకరు అటెన్షన్ ఇప్పించుకుంటూ ఉండండి. ఏమి చేయాలి? రోజూ రాత్రి పడుకునేటప్పుడు బాప్‌దాదాకు గుడ్‌నైట్ చెప్పే ముందు తమ మొత్తం రోజంతటి లెక్కాచారాన్ని, దినచర్యను చెప్పండి. మంచి చేశారా? చెడు చేశారా? ఏదైతే చేశారో ఆ లెక్కాచారాన్ని బాబాకు చెప్పి బుద్ధిని ఖాళీగా చేసుకొని, గుడ్‌నైట్ చెప్పండి. తండ్రితోనే మరియు తండ్రి స్మృతిలో నిద్రపోండి. మీకు మంచి నిద్ర పడ్తుంది. ముందు మిమ్ములను మీరు ఖాళీ చేసుకోండి. బుద్ధిలో ఏ విషయమూ ఉంచుకోకండి. తండ్రి రూపంలో మొత్తం లెక్కాచారాన్ని సత్యమైన హృదయంతో ఇచ్చినట్లయితే మీరు ధర్మరాజపురిలోకి వెళ్లే అవసరం ఉండదు. సత్యమైన హృదయం పై సాహెబ్(బాబా) రాజీగా అవుతారు.

--------సమాప్తం------------